

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

**:మంత్రి సీతక్క**

గంగారం అక్టోబర్ 05 ప్రభాతవార్త

గంగారం మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి

16వ పేజీలో...

వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 06, అక్టోబర్ 2025 16 పేజీలు




# వాజేడు జడ్పీటీసీ పీఠంపై..
## భూ కబ్జాదారుల.. కన్ను?

**ములుగు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పీఠం కోసం కదులుతున్న పావులు**

- ఆశావాహుడి చరిత్ర అక్రమాల పుట్ట
- గతం గంజి నీళ్లకి కరువు
- నేడు బెంజి కార్లకి నెలవు
- పార్టీ ఫండ్ ను సైతం కొన్ని సంవత్సరాలుగా మెక్కిన నేత
- ఏజెన్సీ ప్రాంతంలో చట్ట విరుద్ధంగా ఎకరాల కొద్ది భూముల మేత
- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కీలక పదవులు పొందిన నేత
- అంజనమేసినా అంతుపట్టని ఓటర్ల నాడి
- బరిలో నిలిస్తే ఓటమే అంటున్న మండల ప్రజలు

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల వేడి రాజుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలవాలని ఒత్సాహిక యువకులు మొదలుకొని, చోటా మోటా చిల్లర నాయకులు కూడా ప్రస్తుతం వచ్చిన రిజర్వేషన్లకు అనుకూలంగా పావులు కదుపుతున్నారు. ప్రస్తుత తరుణంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయో.. జరగవో కానీ ఎవరికి వారు పైరవీలు చేస్తూ బిజీ బిజీగా గడుపుతున్నారు. రాష్ట్ర మంత్రి సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న ములుగు జిల్లాలోని వాజేడు మండల జడ్పిటిసి కుర్చీపై మండలంలో ఉన్న ఓ భూ బకాసురిడి కన్ను పడిందని తెలుస్తోంది. ఆశావాహుడి చరిత్ర అక్రమాల పుట్ట అని, గతంలో గంజి నీళ్ల తాగినోడు, నేడు కోట్లకు పడగలెత్తి బెంజ్ కార్లను సైతం కొనగలిగే సత్తా ఏజెన్సీ

2 లో..




2 లో..

# స్థానిక పోరులో.. నెగ్గేదెవరో?

- అభ్యర్థుల వేటలో నిమగ్నమైన పార్టీలు
- గెలుపు తమదంటే తమదే అంటున్న అన్ని పార్టీలు
- గెలుపులో కీలకంగా మారనున్న టిడిపి,టిఆర్‌పి పార్టీలు
- పోటాపోటీగా పార్టీల మంతనాలు

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయడంతో రాష్ట్రంలో పలు పార్టీలు గెలుపు ధీమాపై కసరత్తులు ప్రారంభించాయి. ఇప్పటికే రాష్ట్రంలో పలు పార్టీలు అంతర్గతంగా సమావేశాలు ఏర్పాటు చేసుకొని ప్రణాళికలు రచిస్తూ అభ్యర్థుల ఎంపికలో నిమగ్నమైయ్యారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు గెలుపు దిశగా ప్రయత్నాలు చేయగా అంతిమంగా పార్టీ విజయంలో టిడిపి, నూతన పార్టీ అయిన టిఆర్‌పి పార్టీల ఓటింగ్ కీలకంగా మారనుంది.

**మహబూబాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ:**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ మహబూబాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆధరణను నోచుకోలేక పోతుంది. గత ఎన్నికల ఇచ్చిన



2 లో..

# గాజర్ల కుటుంబానికి ప్రభుత్వం సముచిత స్థానం

- జెడ్పి చైర్మన్ గురిపై గాజర్ల అశోక్..?
- మండలంలో ఏ నోట విన్నా అదే పేరు

చిట్యాల, ప్రభాతవార్త :

త్యాగాల చరిత్ర కలిగిన గాజర్ల కుటుం బానికి సముచిత స్థానం కల్పిం చేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో గాజర్ల కుటుంబాన్ని ఉన్నత స్థానంలో నిలిపేందుకు నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం . అప్పటి ఉమ్మడి చిట్యాల మండలంలో వెలిశాల గ్రామానికి చెందిన గాజర్ల భాస్కర్ అలియాస్ ఆజాద్, చర్చల ప్రతినిధి గాజర్ల గణేష్ , గాజర్ల అశోక్ అలియాస్ ఐతు. వీరందరిదీ త్యాగాల

# "నా(గా)డి తప్పుతున్న వైద్యం"

- "పల్స్ చూసే వైద్యం నేడు పర్సుచూస్తున్న వైనం"
- గ్రామాల్లో ఆర్ఎంపీలకు ధీటుగా పట్టభద్ర ఆర్ఎంపీ(ఎంబీబీఎస్ప్రండి)లు
- పెద్దల్లోనే కాదు.. చిన్నారుల్లో కూడా సూదిమందు తప్పనివైనం..!

జనగామ కల్చరల్, ప్రభాతవార్త :

ఒకవైపు జలుబు దగ్గులకు, ఇతర వైరల్ ఇన్ఫెక్షన్లకు సాధారణ లక్షణాలైన జ్వరానికి ప్రత్యేకంగా ఎలాంటి మందులు



16లో...

## వాజేడు జడ్పిటిసి పీఠం పై భూ కబ్జాదారుల కన్ను...?

(మొదటి పేజీ తరువాయి..)

ప్రాంతంలో ఏ పని చేసి చెమటోడ్చిన ఫలితమని వాజేడు మండల ప్రజలలో విస్తృత చర్చకు తెరలేపింది.జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పీఠంపై కన్ను.ములుగు భద్రాద్రి జిల్లాలతో అవినాభావ సంబంధం ఉన్న ఈ నేత ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గతంలో పలు పార్టీలతో అంటకాగుతూ అడ్డదారులలో అక్రమంగా స్థిరాస్తులు గట్టిగా వెనకేసినట్లు వాజేడు వెంకటాపురం మండలాల ప్రజలలో గతంలోని అనేకసార్లు బహిరంగంగానే విమర్శించిన సందర్భాలు ఉన్నాయి.బిసి జనరల్ కోటా కింద వాజేడు మండలం జడ్పిటిసి కి రిజర్వేషన్ ఖరారు అయింది.ఇక్కడ చక్రం తిప్పి ఎన్నికలలో జడ్పిటిసిగా గెలిచి ములుగు జిల్లా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పదవిపై భూ బకాసురుడు కన్నేసినట్లు ప్రజలు బహిరంగంగానే మాట్లాడుతున్నారు.ఆ పదవే చిన్నబోయేలా భూ బకాసురులు పావులు కదుపుతున్న చర్చ మండలంలో జోరందుకుంది.నాకే వస్తుందని స్థానిక భూ బకాసురుడు..నాకే వస్తుంది స్థానికేతర అక్రమార్కుడి పైరవీలు అంత ఇంత కాదు.ఏళ్లుగా పార్టీ ఫండ్ దోచుకొని కోట్ల విలువైన భూములు కొనుగోలు చేసిన సజీవ సాక్షాలు లేకపోలేదు.ఇన్ని ఏళ్లుగా పార్టీని అడ్డుపెట్టుకొని ఎన్నో చేసాం...నేడు జడ్పిటిసి పదవే మనదైతే ఇంకా ఎన్నో చేద్దాం అనే కుట్రలు,కుతంత్ర వ్యూహాలు మొదలయ్యాయి. అడ్డదారిలో వచ్చిన అక్రమ సంపాదనను నేడు ములుగు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్‌పీఠం ఎక్కి సక్రమం చేసుకోవచ్చనే వారి ఆలోచనకిమండల ప్రజలు చెక్ పెట్టే ఆలోచనలో ఉన్నారు. అయినా వారికే బుక్కెడు అన్నం పెట్టలేనోడు, ప్రజాక్షేత్రంలో ప్రజలకు ఏమి సేవ చేస్తాడనే విమర్శలు ఉన్నాయి.ప్రజా ప్రభుత్వంలో ప్రజా కంటకులను అందలం ఎక్కించకూడదని, ఇటువంటి అక్రమార్కులకి జడ్పిటిసి టికెట్ ఇచ్చే విషయంపై అధికార పార్టీ నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాలని ప్రజలు సూచిస్తున్నారు.ఈ ప్రాంతం కానోళ్లకు పదవులు ఎట్లా ఇస్తారనే ప్రశ్న ఆదివాసీలు లేవనెత్తుతున్నారు.ఇంకో వైపు ఏజెన్సీ ప్రాంతమే మాదనే ఆదివాసీ ఉద్యమం ఊపందుకుంది.ప్రజలు మెచ్చిన నాయకుల కే పట్టం కట్ట నునట్లు తెలుస్తుంది.ఇక పార్టీ లే మంచి నాయకులను బరిలో ఉంచకపోతే పార్టీ ల భవిష్యత్ ప్రజల తీర్పుతో పరాభవం తప్పేలా లేదు..ప్రజా క్షేత్రంలో పార్టీల నిర్ణయాలు పార్టీలను నిలబెడతాయా..పడగొడతాయా త్వరలో తేలనుంది.

## స్థానిక పోరులో నెగ్గేదెవరో..?

(మొదటి పేజీ తరువాయి..)

హామీలను క్షేత్రస్థాయిలో అమలు చేయకపోవడంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీపై పెదవి విరుస్తున్నారు. దేశానికి వెనుముక అయిన రైతు అని రైతే రాజు అంటూ అధికారంలోకి వచ్చాక రైతులను పట్టించుకునే వారే కరైవైయ్యారు. ఎన్నికల ముందు అర్భాటంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలు క్షేత్రస్థాయిలో నోచుకోకపోవడంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేక భావం వచ్చింది. అంతేగాకుండా అన్ని దేవుళ్లపై ఒట్టేసి రైతు రుణమాఫి అందరికి అందలేదు. దీనికి తోడు ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులకు యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమవడంతో రైతులు గగ్గోలు పెట్టి రోడ్డెక్కింది ఇంకా మనుపడిపోలేదు. ఇది ఇలా ఉండగా మహబూబాబాద్ జిల్లాలో వేల పెళ్లిళ్లు కాగా ప్రభుత్వం ఇస్తానన్నా తులం బంగారం మాట అటుంచి వచ్చే లక్ష రూపాయలు కూడా బడ్జెట్ లేదనే సాకుతో చేతులెత్తేయడం గమనార్హం. రాష్ట్రంలో భరోసా పెన్షన్‌లు పెంచుతామని ఆ ఊసె ఎత్తకపోవడం తదితర హామిల అమలులో పార్టీ వెనుకబడడంతో కాంగ్రెస్ పార్టీపై రైతాంగం తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తుంది. అయితే ఇటీవల 42శాతం బిసి నినాదంతో కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికలకు వెళ్తున్న నేపథ్యంలో ఈ అంశం పార్టీ విజయానికి దోహదపడుతుందో లేదో వేచిచూడాల్సిందే.

**-బిఆర్ఎస్ పార్టీ:**

గత పదేండ్లు అధికారంలో ఉండడంతో బిఆర్ఎస్ పార్టీపై ప్రజలు విరక్తిగా భావించి రాష్ట్రంలో మార్పు రావాలని గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. మహబూబాబాద్ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలతో ప్రజలు విసుగుచెంది పలువురు పార్టీకి దూరమైయ్యారు. గత ఎన్నికల్లో ఓటమి పాలైన నాటి నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజల్లో తిరుగుతూ ప్రజల సమస్యపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ వారిగా అండగా నిలబడడంతో రాబోయే స్థానిక ఎన్నికల్లో కొంతమేర కలిసోచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ విధివి దానాలపై ప్రజల అంతగా ఆసక్తి చూపక పోవడం, ఇచ్చిన హామిలను క్షేత్రస్థాయిలో అమలుచేయకపోవడం, ముఖ్యంగా రైతులకు యూరియా సరఫరాలో పూర్తి వైఫల్యం చెందడం తదితర అంశాలు బిఆర్ఎస్ గెలుపుకు నాంది పలుకనున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు.

**-బిజెపి పార్టీ:**

కేంద్రంలో బిజెపి పార్టీ అధికారంలో ఉన్న ప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో ఆ పార్టీకి ప్రజల ఆధరణ కొంతమేర ఉన్నప్పటికీ మహబూబాబాద్ జిల్లాలో బిజెపి పార్టీకి సరైన క్యాడర్ లేకపోవ డమే జిల్లాలో పార్టీ మనుగడ ప్రశ్నార్ధకంగా మరనుందని పలువురు చర్చించుకుంటున్నారు. ఇతర పార్టీలతో పోల్చుకుంటే బిజెపి పార్టీ ఓటు బ్యాంకు కూడా అంతంత మాత్రంగా ఉండడం ఆ పార్టీకి సమస్యగా మారనుంది. గత ఎన్నికల్లో బిజెపి పార్టీ నుండి రాష్ట్రంలో ఎంపి, ఎమ్మెల్యే గెలువడం కొంత మెర కలిసోచ్చే అవకాశం ఉన్నప్పటికీ జిల్లాలో మాత్రం సరైన నాయకత్వ లోపంతో పార్టీ గెలుపు ప్రశ్నార్ధకంగా ఉండనుంది.

**-టిడిపి, టిఆర్‌పి పార్టీలు:**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మూడు ప్రధాన పార్టీలో మహబూబాబాద్ జిల్లాలో ఏ పార్టీ గెలువాలన్నా టిడిపి, టిఆర్‌పి పార్టీల ఓటు బ్యాంకు కీలకంగా మారనుంది. జిల్లాలో టిడిపి పార్టీ అభిమానులు నాటి నుండి నేటి వరకు అలాగే అంటిపెట్టుకొని ఉన్నవారి ఓటింగ్‌తో ఏ పార్టీకి మెలు జరుగనుందో వేచి చూడాల్సిందే. అదే విధంగా ఇటీవల బిసి నినాదంతో నూతనంగా తెరపైకి వచ్చిన టిఆర్‌పి పార్టీ ఓటింగ్ శాతం కూడా ఇతర పార్టీల గెలుపును నిర్ణయించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. స్వతహాగా అభ్యర్థులు నిలబడ్డా అభ్యర్థుల గెలుపును ఆపలేరనే సమాచారం. పరిస్థితుల దృష్ట్యా ఇతర పార్టీలకు మద్ధతు ఇస్తే రాష్ట్రంలో బిసిల ఓట్లు ఘననీయంగా ఉండడంతో ఈ పార్టీ ఎటువైపు మొగ్గుచూపితే ఆ పార్టీ రాబోయే స్థానిక ఎన్నికల్లో అధిక స్థానాల్లో సీట్లను కైవతసం చేసుకోనుందని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

రాష్ట్రంలో త్వరలో జరుగనున్న స్థానిక ఎన్నికల నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లాలో అన్ని పార్టీలు తమ అభ్యర్థుల గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నాయి. అంతిమంగా పార్టీ అభ్యర్థుల భవితవ్యం తెల్చేది మాత్రం ప్రజలే.

## గాజర్ల కుటుంబానికి ప్రభుత్వం సముచిత స్థానం

(మొదటి పేజీ తరువాయి..)

కుటుంబం 2016లో గాజర్ల భాస్కర్ అలియాస్ ఆజాద్ ఎన్ కౌంటర్ లో మృతి చెందాడు. అలాగే ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అయామ్ లో చర్చల ప్రతినిధిగా ఉన్న మావోయిస్టు అగ్రనేత గాజర్ల గణేష్ 2025లో జరిగిన ఎన్ కౌంటర్ లో మృత్యువాత పడ్డారు. అయితే 2016 లో గాజర్ల అశోక్ అలియాస్ ఐ తు అతని భార్య అనిత లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారు. మొదటినుండి గాజర్ల అశోక్ అధికార పార్టీ కాంగ్రెస్ లో క్రియాశీలకంగా పని చేస్తూ వచ్చాడు. త్యాగాల కుటుంబాన్ని విస్మరించరాదని, పార్టీ అధిష్టానం వారికి సముచిత స్థానం కల్పించాలనే సంకల్పంతో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే స్థానిక సంస్థల



ఎన్నికల్లో టేకుమట్ల మండలంలో రిజర్వేషన్లు ఎంపీపీ, జెడ్పిటిసి స్థానాలకు ఎస్సీ రిజర్వేషన్లు ఖరారు చేశారు. చిట్యాల మండలంలో ఎంపీపీ, జెడ్పిటిసి స్థానాల రిజర్వేషన్లను బీసీలకు కేటాయించారు. చిట్యాల మండలం నుండి జెడ్పిటీసీగా గాజర్ల అశోక్ ను నిలబెట్టి , జడ్పీ చైర్మన్ పదవి స్థాయిని కేటాయించాలని అధిష్టానం నిర్ణయించినట్లు తెలుస్తోంది. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సమకాలికంగా పనిచేసిన గాజర్ల అశోక్ కు ప్రభుత్వం పెద్దపీట వేయను ఉందని భావిస్తున్నారు. అయితే చిట్యాల మండలంలో జెడ్పిటిసి అభ్యర్థిగా గాజర్ల అశోక్ పేరు దాదాపు కరారైనట్లు మండల ప్రజలు భావిస్తున్నారు. గాజర్ల అశోక్ స్థానిక సంస్థల జెడ్పిటిసి అభ్యర్థిగా బరిలోకి దిగితే ఇతర పార్టీల నాయకులు వెనుకడుగు వేసే అవకాశాలు ఉన్నాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. స్థానిక మండల కేంద్రంలో గతంలో పనిచేసిన వ్యక్తులను అధిష్టానం బుజ్జగించే పనిలో పడినట్లు తెలుస్తోంది. గతంలో కొన్ని మండలాలలో సానుభూతిపరులకు, అత్యంత ప్రాధాన్యత నిచ్చి జెడ్పిటిసి అభ్యర్థులుగా పార్టీలు గెలిపించిన సందర్భాల నేపథ్యంలో గాజర్ల అశోక్ ని నిలబెట్టి సత్తా చాటాలని అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. గాజర్ల అశోక్ ను చిట్యాల మండలం నుండి జడ్పిటిసి అభ్యర్థిగా స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలబెట్టి తీరుతామని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. మండలంలో బీసీ రిజర్వేషన్ స్థానానికి , కుల సంఘాల నుండి, మాజీల నుండి, గ్రామస్తుల నుండి గాజర్ల అశోక్ పేరు ప్రతిపాదిస్తే గెలుపు ఖాయమని సంకేతాలు వ్యక్తమవుతున్నాయి.



## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

(మొదటి పేజీ తరువాయి..)

సమావేశనికి ముఖ్య అతిదిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క పాల్గొనిఈ సందర్భముగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికలల్లో గెలుపు లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి, అభివృద్ధి సంక్షేమమే ఈ అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా ప్రజాసేవలో అంకితభావం ఉన్న అభ్యర్థులను గెలిపించాలని అదేవిధంగా ఈసీ ఇచ్చిన రిజర్వేషన్లపై మాపై నిందలు వేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులపై అసహనం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిత్యం అసత్య ప్రచారాలు చేస్తూ విషం కక్కుతున్నారు. గంగారం మండలం నుండి కామరాం వరకు డబల్ రోడ్డు పనులు ప్రారంభించామని , గ్రామ గ్రామన సిసి రోడ్లు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు వేల కోట్ల నిధులు, మేడారం కు 150 కోట్లు, మండలంలో బ్రిడ్జిల నిర్మాణానికి 8 కోట్లు, కొత్త రేషన్ కార్డులు, 50వేల పైగా నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, ఉచిత బస్సు, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ అభివృద్ధి దిశగా పరుగెత్తుతుందని ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన గత ప్రభుత్వం ప్రజలకు ఇప్పటికి బాకీ పడ్డారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల అధ్యక్షులు వజ్జ సారన్న ఉపాధి హామీ స్టేట్ డైరెక్టర్ చల్ల నారాయణ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి,మాజీ ప్రజాప్రతినిధులు, సువర్ణపక సరోజన జగ్గారావు,ఈసం రామ,మూడీగా వీరభద్ర పోతయ్య అదేవిధంగా రాష్ట్ర,జిల్లా,మండల,గ్రామ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, యూత్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మాజీ సర్పంచ్ లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

*కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:*

కరీంనగర్ కలెక్టరేట్ లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో,సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తెలియజేశారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమం ఉండదని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని ఆ ప్రకటనలో కలెక్టర్ వెల్లడించారు.

## రాజన్నను దర్శించుకున్న జిల్లా ఎస్పీ మహేష్ బిగితే

*వేములవాడ, ప్రభాతవార్త:*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ఆదివారం జిల్లా ఎస్పీ మహేష్ బిగితే దర్శించుకున్నారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం స్వామివారి కల్యాణ మండపంలో అర్చకులు ఆశీర్వచనం చేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## హిందుత్వంలో సనాతన జీవన విలువలు

### - వేములవాడలో ఆర్ఎస్ఎస్ పథసంచలన్

*వేములవాడ, ప్రభాతవార్త:*

ఆర్ఎస్ఎస్ వందేళ స్థాపన ఉత్సవాల్లో భాగంగా వేములవాడ ఖండ ఆధ్వర్యంలో పట్టణంలోని పురవీధుల గుండా ఆర్ఎస్ఎస్ కార్యకర్తల పథ సంచలన్ జరిగింది. పద్మశాలి సంఘ భవనంలో జరిగిన కార్యక్రమంలో ప్రధాన వక్తగా విశ్రాంత ఉపాధ్యాయుడు, ఆర్ఎస్ఎస్ కరీంనగర్ మండల ఏక్ ప్రభారీజక్కు సత్యనారాయణ మూర్తి హాజరై మాట్లాడారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయ పరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని అన్నారు.

# ఏండ్లు గడుస్తున్నా నిర్మాణం పూర్తి ఎప్పుడు ?

## సుందరగిరిలో తాండవం ఆడుతున్న నిర్లక్ష్యం

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడిమండలం లోని సుందరగిరి గ్రామం లో గత కొన్నేండ్లు గా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (హెల్త్ సబ్ సెంటర్) నిర్మాణం కొనసాగుతూ ఉన్నది. కాంట్రాక్టర్ నిరక్ష ్యం గా నిర్మాణం పూర్తి కావడం లేదని తెలుస్తోంది. కనీసం నిరక్ష ్యం కారణం కూడా అడిగే వారు గ్రామం లో లేకపోవడం బాధాకారం. హెల్త్ సబ్ సెంటర్ స్వంత భవనం లేకపోవడం వెరసి గ్రామాల్లో ఇండ్లను అద్దె తీసుకొని ఆరోగ్య కేంద్రాన్ని నడుపుతున్నామని ఏ ఎన్ ఎం అంటున్నారు. కనీసం ఇప్పటికైనా అధికారులు ఇన్ని ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణం వెంటనే పూర్తి చెయ్యాలని సుందరగిరి గ్రామస్తులు కోరుతున్నారు. ఒకవేళ నిర్మాణం మరింతగా జాప్యం జరిగితే, సకాలంలో నిర్మాణం పూర్తి చేయకపోతే కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు ప్రభాత వార్త ద్వారా గ్రామస్తులు తెలుపుతున్నారు. గ్రామ స్పెషల్ ఆఫీసర్ ప్రత్యేక దృష్టి సారించి హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ జాప్యానికి గల కారణాలు తెలిసికొని మరొక కొత్త కాంట్రాక్టర్ కు అయినా పనులు అప్పగించాలని గ్రామస్తులు కోరుతున్నారు .గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణం కూడా నీలి నీడలు కమ్ముకున్నాయి. సంవత్సరాల నుండి నిర్మాణం స్లాబ్ వరకు మాత్రమే పూర్తి చేశారు. నిర్మాణ ప్రారంభం నుండి ఇప్పటి వరకు ఇద్దరు సర్పంచ్ లు మారారు కానీ భవన నిర్మాణం మాత్రం పూర్తి కాకపోగా గ్రామస్తులను వెక్కిరిస్తున్న దృశ్యం పలువురిని ప్రశ్నిస్తున్నది ఇంకెప్పుడు నిర్మాణం పూర్తి అని.



## డిజిపిని కలిసిన వెలిచాల రాజేందర్ రావు

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి,ఇంటలిజెన్స్ అడిషనల్ డీజీ విజయ్ కుమార్ లను హైదరాబాద్ లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు మర్యాద పూర్వకంగా కలిసినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కొత్తగా బాధ్యతలు స్వీకరించిన డిజిపి,ఇంటిలిజెన్స్ అడిషనల్ డీజీలకు,రాజేందర్ రావు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా డిజిపితో పలు అంశాలపై చర్చించినట్లు పేర్కొన్నారు.. పోలీస్ శాఖలో చేపట్టిన విప్లవాత్మక కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తున్నా యని తెలిపారు. రాబోయే రోజుల్లో నూతన డీజీపీ సారథ్యంలో పోలీస్ శాఖ అత్యుత్తమైన సేవలందిస్తూ మరింతగా ప్రజల అభిమానాన్ని చురగొనాలని ఆకాంక్షి ంచారు.శాంతిభద్రతల పరిరక్షణలో అహర్నిశలు కృషి చేస్తున్న పోలీస్ శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు ఆ ప్రకటనలో తెలియజేశారు...



## దొంగ ఓట్లతో బిజెపి అధికారంలోకి వస్తుంది

### ఓటు చోరీపై రాహుల్ గాంధీ నాయకత్వంలో ఉద్యమం చేపట్టాం

### సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

దేశ వ్యాప్తంగా నమోదు చేసుకున్న దొంగ ఓట్లతో బిజెపి అధికారంలోకి వస్తుందని, ఇప్పటికైనా కేంద్ర ఎన్నికల సంఘం కళ్లు తెరవాలని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం కరీంనగర్ ఇందిరా చౌక్ వద్ద 64వ డివిజన్ నుండి సంతకాల సేకరణ ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా స్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాల న్నారు. ఓటు చోరీని అరికట్టడంలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ నెల 17లోపు అన్ని డివిజన్లలో డివిజన్ల అధ్యక్షు డు,ఇంచార్జులు సంతకాల సేకరణ చేపట్టాలన్నారు.రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయ్యేంతవరకు ఇలాంటి కుట్రలను తిప్పి కొడుతామని ఓటు చాలా విలువైనదని బీజేపీ ఓట్ల దొంగతనానికి పాల్పడుతోందని ఆరోపించారు.డివిజన్ బాధ్యుడు తిరుపతి ఆధ్వర్యంలో 64 డివిజన్ కు సంబంధించిన పి.పద్మ,కోమలత, మనీషా,ఆరిఫ్,వెన్నెల,సోహెల్ శివాని తదితరులు పత్రాలపై సంతకాలు చేశారని తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి రహ్మత్ హుస్సేన్,కొరివి అరుణ్ కుమార్,వెన్న రాజమల్లయ్య,బోనాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## చందుర్తి మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలి

చందుర్తి అక్టోబర్ 5 ప్రభాతవార్త

చందుర్తి మండలం లోని నర్సింగాపూర్, అనంతపల్లి ఆశిరెడ్డిపల్లి, తిమ్మాపూర్, రామన్నపేట గ్రామాలకు చెందిన విద్యార్థులకు, ఆయా గ్రామాల ప్రజలు చందుర్తి మండల కేంద్రానికి వెళ్లడానికి ఆర్టీసీ బస్సు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన నాయకులు బైరగొని రమేష్ ఆధ్వర్యంలో పలువురు ఆదివారం నిరసన తెలిపారు, వేములవాడ ఆర్టీసీడిపో అధికారులు వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కపిల్ల శంకర్, బొజ్జ దేవరాజ్, మహేందర్, ఎల్లారెడ్డి,శేఖర్,రాజు,శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి

వెంకటాపురం,ప్రభాత వా

వెంకటాపురం మండలం పాత్రపురం గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఎన్. నవీన్ (30) అనే యువకుడు ఆదివారం విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. మధ్యాహ్నం సమయంలో ఇంట్లో ఉన్న ఫ్రిజ్ నుండి నీటి బాటిల్ తీసుకునేందుకు ప్రయత్నిస్తు న్నప్పుడు, ఒక్కసారిగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఆయనకు గట్టిగా షాక్ తగిలింది. ఎలుకలు ఫ్రిజ్ వైర్లను కొరకడంతో విద్యుత్ సరఫరా నేరుగా బాడీకి చేరినట్లు ప్రాథమిక సమాచారం. నవీన్ అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు నరేష్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ ఘటనపై వెంకటాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నరేష్ మరణంతో పాత్రపురం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## విద్యుద్ఘాతంతో గేదె మృతి

గూడూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త



విద్యుద్ఘాతానికి గురై పాడి గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని మట్రిమిట్ట శివారు బందాలగడ్డతండాలో జరిగింది. తండాకు చెందిన బానోతు వెంకన్న తనకున్న పాడిగేదెను తండా సమీపంలోని చేనులోని ఓ చెట్టుకు కట్టేసి ఉంచగా వ్యవసాయ పంప్‌సెట్ కొరకు ఏర్పాటు చేసిన విద్యుత్ వైరు తెగపడి విద్యుద్ఘాతానికి గురై గేదె మృతి చెందినట్లు తండావాసులు తెలిపారు. మృతి చెందిన పాడిగేదె విలువ రూ.60వేలు ఉంటుందని, బాధిత రైతును ఆదుకోవాలని తండాకు చెందిన యువ నాయకుడు బానోతు విజయ్‌కుమార్ విజ్ఞప్తి చేసారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:

కరీంనగర్ కలెక్టరేట్ లో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో,సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తెలియజేశారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమం ఉండదని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని ఆ ప్రకటనలో కలెక్టర్ వెల్లడించారు.

## రాజన్నను దర్శించుకున్న జిల్లా ఎస్పీ మహేష్ బిగితే

వేములవాడ, ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ఆదివారం జిల్లా ఎస్పీ మహేష్ బిగితే దర్శించుకున్నారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం స్వామివారి కల్యాణ మండపంలో అర్చకులు ఆశీర్వచనం చేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పట్టణ పోలీసు అధికారులున్నారు.




# కాటారంలో ఆర్ఎస్ఎస్ పద సంచలన్

కాటారం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

కాటారంలో రాష్ట్రీయ స్వయంసేవ సంఘం ఆధ్వర్యంలో పదసంచలనం నిర్వహించడం జరిగింది. రాష్ట్రీయ స్వయంసేవ సంఘం ప్రారంభించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్రీయ స్వయం సేవకులు దసరా ఉత్సవం సందర్భంగా ఆదివారం కాటారం మండలంలోని గారేపల్లి పురవీధులలో పద సంచలన్ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో కాటారం మండలంతో పాటు మహాదేవపూర్, మహాముత్తారం, మలహర్ రావు, పలిమెల మండలాల నుండి స్వయం సేవకులు



పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి దేవాలయంలోని ఆవరణలో స్వయం సేవకులు అందరూ కూడా గణావేశ ధరించి కాషా ధ్వజాన్ని చేతబూని మండల కూడలిలోని పురవీధులలో పద సంచలన్ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా విభాగ్ ప్రచారక్ విగ్నేశ్వర్ జి పాల్గొని స్వయం సేవలకు దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా కాటారంలోని విశ్వహిందూ పరిషత్ ప్రముఖులు కొట్టె శంకరయ్య, అనంతుల రమేష్ బాబు, కామిడి శ్రీనివాస్ రెడ్డి, స్వయం సేవకులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో మహిళా మృతి

కాటారం, అక్టోబర్ 5, ప్రభాతవార్త జయశంకర్ భూపాలపల్లి



కాటారం మండలంలోని ఒడిపిలవంచ గ్రామానికి చెందిన ఇసునం లక్షీ ్మ(46) అనే మహిళ ఆదివారం పిడుగుపాటుకు గురై మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... లక్షి ్మ రోజులాగే పత్తి చేనుకు కూలీ పనులకు వెళ్లగా ఒకసారిగా కురిసిన వర్షంతోపాటు పిడుగుపడింది. దీంతో ఆమె పత్తి చేనులోనే మృతి చెందింది. మృతురాలి భర్త గత మూడేళ్ల క్రితమే మృతి చెందాడు. వీరికి ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నాడు.

## కోటగుళ్ళు, ఆంజనేయ స్వామి దేవాలయంలో సిఐ పూజలు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు, శ్రీ దక్షి ణముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం భూపాలపల్లి సిఐ దొమ్మటి నరేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల అర్చకులు గోవర్ధన వేణుగోపాలాచార్యులు, జూలపల్లి నాగరాజులు సిఐని సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలను అందజేశారు.

## జీపీఎల్ ఫైనల్ లీగ్ కు రూ.5000ఇచ్చిన మాజీ ఎంపీటీసీ తోట జనార్ధన్

కాటారం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

కాటారం మండలంలోని గారేపల్లిలో జరుగుతున్నటువంటి జీపీఎల్ లీగ్ ఫైనల్ టోర్నమెంట్ లో భాగంగా క్రీడాకారులను మాజీ ఎంపిటిసీ తోట జనార్దన్ అభినందించారు. క్రీడాకారులు ఇలాంటి టోర్నమెంట్ లు మరెన్నో ప్రారంభించి యువత స్నేహ మార్గంలో ఉండాలని ఆకాంక్షి ంచారు. యువత చెడు అలవాట్ల నుండి దూరంగా ఉండాలని, యువత తలచుకుంటే ఏదైనా సాధ్యమని అన్నారు.



## నేడు కోజగిరి పౌర్ణమి

మహాదేవపూర్, అక్టోబర్ 5, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో నేడు అనగా సోమవారం కోజగిరి పౌర్ణమి సందర్భంగా ఆలయంలో రాత్రి 9 గంటల నుండి 11 గంటల వరకు భజన కార్యక్రమం నిర్వహించబడుతుందని, కౌముది పూజ, పాలలో చంద్రుని దర్శనం అనంతరం, కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆలయ ఈవో ఎస్ మహేష్ తెలిపారు. కావున భక్తులు, గ్రామస్తులు మహోత్తర ఘట్టంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందలని వారు కోరారు.

## ఘనంగా కాక 96వ జయంతి వేడుకలు

మహాదేవపూర్, అక్టోబర్ 5, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం, మహాదేవపూర్, మలహార్ రావు మండలాల్లో మాజీ కేంద్ర మంత్రి, స్వర్గీయ కాక వెంకటస్వామి 96వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాకా వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అభిమానుల ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఆయా కార్యక్రమాల్లో వంశీకృష్ణ అభిమానులు చిర్ర మహేష్, కొలుగూరి తిరుపతి, అయ్యప్ప, చిందెం భాస్కర్, గోల్కొండ మల్లయ్య, మహేందర్, శేఖర్, భిక్షపతి, అభిమానులు పాల్గొన్నారు.

## కాటారంలో ఘనంగా కాకా జయంతి వేడుకలు

కాటారం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలో మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ కాక వెంకటస్వామి 96వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాక వెంకటస్వామి అభిమానుల ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. కాకా వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. కాకా రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమం లో అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## మహాదేవపూర్ లో కాక జయంతి ఉత్సవాలు

### యూత్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్

మహాదేవపూర్, అక్టోబర్ 5, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండల కేంద్రంలో తెలంగాణ మాల మహానాడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా యూత్ అధ్యక్షులు మెరుగు శేఖర్ ఆధ్వర్యంలో పెద్దపెల్లి మాజీ పార్లమెంటు సభ్యులు, దివంగత నేత గడ్డం వెంకటస్వామి (కాకా) 96వ జయంతిని పురస్కరించుకొని మండలకేంద్రంలో కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా వారు చేసిన సేవలను స్మరించుకుంటూ నినాదాలు చేశారు. సీనియర్ అంబేద్కర్ సంఘం నాయకులు పెద్ద సమ్మయ్య, మెరుగు మల్లయ్య, తెలంగాణ మాల పోరాట రాష్ట్ర సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరుగు నరసింహ స్వామి, అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు చింతల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు రేవెల్లి రాజశేఖర్, లోకుల రాకేష్, మెరుగు నవీన్, మెరుగు రవీందర్, దాసరి రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మ లో పాల్గొన్న గుడాల

మహాదేవపూర్, అక్టోబర్ 5, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ మాధవరావు దశదినకర్మలో మహాదేవపూర్ మాజీ జడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్ పాల్గొన్నారు. స్వర్గస్తులైన మాధవరావు, చిత్రపటానికి పూలమాల వేసి, వారి కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీకి సేవలందించిన గొప్ప నాయకున్ని కోల్పోయామని వారు తెలిపారు.

## పిడుగుపాటుతో దుక్కిటెద్దు మృతి..

మహాముత్తారం, అక్టోబర్ 5, ప్రభాతవార్త

మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామంలో ఆదివారం ఉరుముల మెరుపులతో కురిసిన భారీ వర్షానికి బోర్లగూడెం గ్రామానికి చెందిన జంగపెల్లి వెంకట రాజయ్యకు చెందిన దుక్కి టెద్దు మేతకోసం వెళ్లగా పిడుగు పడి మృతి చెందింది. ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు

**-ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్**

నర్సంపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త



రైతులు ఆరుగాలం కష్టించి పండించిన మొక్కజొన్న లను మధ్య దళారులు వ్యాపారులు మద్దతు ధర కన్న క్వింటాకు 500 రూపాయల తక్కువ ధర కొనుగోలు చేస్తూ దోచుకుంటున్నారని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం ఎంసిపిఐ(యు), ఏఐకేఎఫ్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం నర్సంపేట వ్యవసాయ మార్కెట్ ను సందర్శించి మొక్కజొన్నలను అమ్మకానికి తీసుకువచ్చిన రైతుల ఇబ్బందులను ధరల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతాంగం ఆరుగాలం కష్టించి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొని మొక్కజొన్నలను పండిస్తే ప్రభుత్వాలు సరైన మార్కెట్ సౌకర్యం కల్పించకుండా దళారులకు వ్యాపారులకు వత్తాసు పలుకుతున్నదని ఈ క్రమంలో కనీస మద్దతు ధర క్వింటా 2400 రూపాయలకు అమ్మాల్సిన మొక్కజొన్నలు 1600 నుంచి 2100 దాటడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రాష్ట్రంలోనే మొదట దిగుబడి వచ్చే వరంగల్ జిల్లాలో ఇంతవరకు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం రైతులపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. అధిక వర్షాలతో దిగుబడి తగ్గి దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతాంగానికి పండిన మొక్కజొన్నలకైనా కనీస మద్దతు ధర కల్పించాల్సిన బాధ్యత పాలకులపై లేదా అని ప్రశ్నించారు. అలాగే మార్కెట్లో మొక్కజొన్నలు ఆరబోసుకొని వారాలు గడుస్తున్న కుంటి సాకులతో ధర తగ్గించడానికి కొనుగోలు జరగకపోవడం అన్యాయం అన్నారు. కనీసం మొక్కజొన్నలు డ్రై ని తగ్గించడానికి ఉపయోగించే డ్రైనర్స్ తెప్పించకపోవడం ఎంతవరకు సమంజసం అన్నాడు. ఇప్పటికైనా తక్షణమే రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తక్షణమే కనీస మద్దతు ధర అమలు అయ్యే విధంగా మార్క్ఫెడ్ నాఫెడ్ లను రంగంలోకి దించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, మద్దతు ధర కంటే తక్కువ కొనుగోలు చేసే వ్యాపారులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మార్కెట్లో రైతుల మొక్కజొన్నలకు రైతులకు తగిన విధమైన రక్షణ కల్పించే విధంగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని కోరారు. లేకపోతే రైతుల్ని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ఏఐకేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కేశెట్టి సదానందం కలకోట్ల యాదగిరి రాజేందర్ వీరన్న సురేష్ తదితరులతో పాటు రైతులు పాల్గొన్నారు.

# ధర్మారపు వెంకన్న మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

నర్సంపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త



పట్టణంలోని జ్యోతిబసునగర్ కాలనీకి చెందిన ఎంసిపిఐ (యు) క్రియాశీలక కార్యకర్త ధర్మారపు వెంకన్న (55) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు కన్నం వెంకన్న ,డివిజన్ కార్యదర్శి ఎండి రాజా సాహెబ్ ,సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ,జిల్లా నాయకులు కేశెట్టి సదానందం , కలకోట్ల యాదగిరి మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు .సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు .ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ జ్యోతిబసు నగర్ కాలనీ నిర్మాణంలో వెంకన్న పాత్ర కీలకమైందని ,తన కుటుంబం అత్యంత పేదరికంలో ఉన్న నీతి నిజాయితీకి కట్టుబడి పార్టీలో చురుకైన కార్యకర్తగా ,తన వంతు పాత్రను పోషించాడు అన్నారు .ఆయన మరణం పీడిత ప్రజా ఉద్యమాలకు తీరని లోటని పేర్కొన్నారు . నివాళులర్పించిన వారిలో పట్టణ నాయకులు మోటం సురేష్ ,కాలనీవాసులు మేడిద ప్రమీల , యాదగిరి , పుట్టపాక సునీత , కార్తీక్ , రాజు , అచల , రతన్ తదితరులు పాల్గొన్నారు.

# బీఎన్టి వారియర్స్ సొసైటి కార్యాలయాన్ని ప్రారంభించిన డీఎస్పి నారాయణ

నర్సంపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త



బిఎన్టి వారియర్స్ సొసైటి కార్యాలయాన్ని ఆదివారం డీఎస్పి నారాయణ ప్రారంభించారు. గ్రామ పెద్దలు, సభ్యులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విశేషంగా విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారియర్స్ సొసైటీ గౌరవాధ్యక్షులు బి. నారాయణ డీఎస్పీ, తండా పెద్దలు మంచి కార్యక్రమాలు చేస్తున్న వారిని సన్మానించి ప్రోత్సహించారు. మన సమాజంలో ఏకత, అభివృద్ధి, సేవా భావం బలోపేతం కావాలంటే ఇలాంటి సొసైటీలు అవసరమన్నారు. వారియర్స్ సొసైటీ తీసుకుంటున్న అడుగులు గ్రామానికి ఆదర్శం కావాలన్నారు. తండా పెద్దలు కూడా మాట్లాడుతూ వారియర్స్ యువత కలసి మంచి మార్గంలో నడుస్తున్నందుకు మేము సంతోషంగా ఉన్నామన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో తండ పెద్దమనుషులు, యువకులుసొసైటీ సభ్యులు, జంపయ్య, నాదం, శంకర్, సిఐ సాగర్, సిఐ నారాయణ, సూరయ్య, వీరన్న, శ్రీనివాస్, రవీందర్, భరత్ కుమార్, విజయ్, రాకేష్, రాజ్ కుమార్, రమేష్, సురేష్, సమ్మ, తిరుపతి, వెంకట్, మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో కౌండిన్యుల అభిషేకాలు

నర్సంపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త



పట్టణంలో కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలు రెండో రోజులు భక్తి శ్రద్ధలతో ఆనందోత్సవాల మధ్య నిర్వహించారు. కౌండిన్యుల గోత్రం కలిగిన ప్రతి ఒక్కరూ కంఠమహేశ్వర స్వామి ఆలయానికి చప్పుల మధ్య ఇంటింటి నుంచి తరలివచ్చారు. ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. పాలు, పెరుగు, నెయ్యి, పసుపు, కుంకుమ ,జలాలతో అభిషేకాలు చేశారు. చల్లంగా చూడాలని ఆ దేవుడిని ప్రార్థించారు. అంతకుముందు పట్టణంలోని పలు వీధులలో పూజారులచే పలు విన్యాసాలు నిర్వహించారు. పట్టణంలోని గౌడులు ప్రతి ఇంటి నుంచి బిందెలతో జలాలను కొత్త వస్త్రాలను ధరించి మంగళహారతులతో తరలివచ్చి పూజలను నిర్వహించారు. పట్టణంలోని గౌడ సంఘం అధ్యక్షుడు కోలా వెంకటేశ్వర్లు గౌడ్, కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ పూజలను నిర్వహించారు. ఆలయ కమిటీ భక్తుల సౌకర్యం కోసం పలు ఏర్పాట్లను చేసింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు గౌడ్, ప్రధాన కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు గాదగోని సాంబయ్య గౌడ్, ఆర్థిక కార్యదర్శులు నాతి సధానందం గౌడ్, గిరగాని కిరణ్ గౌడ్, డైరెక్టర్స్ తాళ్ళ పెళ్లి శ్రీనివాస్ గౌడ్, మొగల గాని సురేష్ గౌడ్, వేముల కృష్ణ గౌడ్, గిరగాని రమేష్ గౌడ్, నాగేళ్లి ప్రమోద్ గౌడ్, చుక్క రవి గౌడ్, బొట్టు పెద్దమనిషి కొయ్యడి కొమురయ్య గౌడ్, సారుకోల పెద్దమనిషి గిరగాని చంద్రమౌళి గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, మాజీ కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్, గౌడ వెల్ఫేర్ అధ్యక్షులు గండి లింగయ్య గౌడ్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు సోల్తి సారయ్య గౌడ్ ,మాజీ అధ్యక్షులు ఐలు సమ్మయ్య గౌడ్, చుక్క కనుకయ్య గౌడ్, గిరగాని సాంబయ్య గౌడ్ గండి రాము గౌడ్, కక్కెర్ల అశోక్ గౌడ్, గంధం చంద్రమౌళి గౌడ్, తాళ్ళ పెళ్ళి చంద్రమౌళి గౌడ్, కొయ్యడి సంపత్ గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, ఊడుగుల శ్రీనివాస్ గౌడ్, పంజాల రాజు గౌడ్, గ్రంధాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గంప రాజేశ్వర్ గౌడ్, పుల్లూరి స్వామి గౌడ్ వల్లాల శ్రీహరి గౌడ్, వీరయ్య గౌడ్, వేముల రవి గౌడ్, సీనియర్ రిపోర్టర్స్ కారుపోతుల విజయ్ కుమార్ గౌడ్,బుర్ర వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్ఎస్ఎస్ పథసంచలన్

నర్సంపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతజయంతిని పురస్కరించుకొని నర్సంపేట నగరంలో ఆదివారం ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు నిర్వహించిన పథసంచలన్ (కవాతు) నగరవాసులను విశేషంగా నిర్వహించారు. నెక్కొండ, చెన్నారావుపేట, నర్సంపేట, ఖానాపురం మండలాల స్వయంసేవకులు పాల్గొన్నారు. రూట్ మార్చ్ వీక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ఈ కవాతులో ఆర్ఎస్ఎస్ ఘోష్ బృందం (బ్యాండ్ బృందం)వాయిద్యాలను మ్రోగిస్తూ ముందు నడుస్తుండగా మధ్యలో పూలతో అలంకరించిన జీపుపై భరతమాత, డాక్టర్ జీ, గురూజీ చిత్రపటాలతోపాటు భగవద్వజాన్ని (కాషాయ జెండా) ఉంచి వెనక పూర్తి గణవేష(యూనిఫామ్) ధరించిన స్వయంసేవకులు ఒక క్రమ పద్ధతిలో, లయబద్ధంగా కవాతు చేస్తూ నడుస్తున్న తీరు చూపరులను ఆకట్టుకుంది. దారి పొడవునా స్థానికులు, మహిళలు భగవాధ్వజంపై పూలు చల్లుతూ మంగళహారతి పట్టారు. ఆర్ఎస్ఎస్ నర్సంపేట సంఘచాలక్ మోతే సమ్మీ రెడ్డి, విభాగ్ ప్రచారక్ విఘ్నేశ్వర్ మరియు గణవేషధారి స్వయం సేవకులు తదితరులు పథసంచలనంలో పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

దుగ్గొండి, అక్టోబర్ 5, ప్రభాతవార్త



దుగ్గొండి మండలం మాజీ ఎంపిటిసి జిల్లెల సాయికుమార్ గుండెపోటుతో మృతిచెందారు. ఆదివారం ప్రార్థివ దేహానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఎలామృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శల్లో మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నర్సంపేట మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ పొన్నం మొగిళి, మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, మాజీ ఎంపిటిసిలు పిండి కుమారస్వామి, మోర్తాల రాజు, మాజీ సర్పంచ్‌లు కందికొండ రవీందర్, పాశం పోషాలు, నల్లబెల్లి శోభన్, నర్సంపేట యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, నాయకులు కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, గుండెకారి రవికుమార్, కంది శంకర్, కక్కెర్ల ప్రమోద్‌కుమార్‌లు ఉన్నారు. మండలంలోని నారాయణతండా గ్రామానికి చెందిన మాలోతు శంకర్ కరెంట్ శాక్‌తో చెట్టుపై నుండి పడగా తల పగిలి ఆదివారం మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించి ఓదార్చారు. మాజీ ఎంపిటిసిలు మాలోతు చంద్రునాయక్, మాజీ సర్పంచ్ కొర్ర మధు, నాయకులు అశోక్, కామిశెట్టి ప్రశాంత్‌కుమార్, పెండెం రాజు, తోటకూరి రాజు, శంకేషి కమలాకర్, దొనపాటి జనార్ధన్‌రెడ్డి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

**-బీసీ నాయకుల పరామర్శ....**

మండలంలోని దేశాయిపల్లి గ్రామానికి చెందిన జిల్లెల సాయికుమార్ ఆదివారం మృతిచెందారు. మృతుడి ప్రార్థివ దేహానికి వరంగల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ద్యాగల శ్రీనివాస్ పూలమాల వేసి నివాళ్లర్పించారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కడారి సురేష్‌యాదవ్, జిల్లా కార్యదర్శి కానుగుల కుమారస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి మట్ట రమేష్‌యాదవ్, మండల ఉపాధ్యక్షుడు చొప్పరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బాకీ కార్డుతో కాంగ్రెస్ మోసాలను ఎండగడదాం

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి...
మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి...
బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి ఐకమత్యమే మహా బలం...
కలిసికట్టుగా పనిచేస్తే విజయం తధ్యం బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుకు స్థానిక ఎన్నికలే పునాదులు




**ములుగు, అక్టోబర్ 5, ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం రోజున మల్లంపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనువాస్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి హాజరై స్థానిక సంస్థల ఎన్నికల సమీక్ష సమావేశం నిర్వహించి దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు గ్యారంటీలతో, 420 హామీలతో ప్రజలను నట్టేట ముంచింది. ఈ కాంగ్రెస్. అమలు కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను, మహిళలను, నిరుద్యోగు లను, సబ్బండ వర్గాలను మోసం చేసింది. స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఐకమత్యంగా పని చేసి ఏకాభిప్రాయంతో ఆభర్థులను ఎన్నుకోవాలని అన్నారు. ప్రజలకు రేవంత్ చేస్తున్న మోసలను అమలుగాని హామీలను ఇచ్చి మోసగించిన విధానాన్ని అర్ధమయ్యేలా వివరించాలని అన్నారు. అధికారం సాధించాలని గ్రామాల్లో కులమతాల మధ్య చిచ్చు పెడుతూ అభ్యర్థులను భయ పెడుతూ బెదిరింపు లకు పాల్పడుతున్నారని వారి బెదిరింపులకు భయ పడొద్దని అండగా ఉంటానని ఎంతకైనా వెనుకాడ భోమని పార్టీ శ్రేణులు ధైర్యంగా ముందడుగు వేయాలని ప్రజలు అన్నీ గమనిస్తున్నారు ప్రజలు కెసిఆర్ పాలనను కోరుకుంటున్నారని రాబోయే రోజుల్లో కెసిఆర్ పాలన రావాలంటే స్థానిక ఎన్నికలే అందుకు పునాదులు వేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారని ఎన్నికలు ఏవైనా టిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరధం పట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. బాకీ పడ్డ గ్యారంటీ కార్డులను బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రామ గ్రామాన కార్డులను పంపిణీ చేయాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, కోరిక విజయ్ రామ్ నాయక్, జిల్లా యూత్ అధ్యక్షులు కోగిల మహేష్, భూక్య జంపన్న, ఊర విష్ణువర్ధన్ రెడ్డి, జన్నారపు శ్రీనివాస్, మాచర్ల ప్రభాకర్, గుగులోత్ రాములు, టౌన్ ప్రెసిడెంట్, శ్రీధర సంతోష్, దొంతిరాల రవీందర్, మహమ్మద్ అంకుస్, నక్క కుమార స్వామి, గుగులోత్ అనిల్, మండల యూత్ అధ్యక్షులు మొర్రిరాజు యాదవ్, మమ్మద్ చోటేమియా, రేణిగుంట్ల సురేష్, యాకూబ్ పాషా, భూక్య దేవేందర్, చింతనిప్పుల రఘు, గండికోట రాములు, రాచర్ల రాజకుమార్, బి. రాజు, మద్దెబోయిన ప్రభాకర్, ఇమ్మడి సమ్మయ్య, మహమ్మద్ రంజాన్, మోత్కూరి రాజ్ కుమార్, రమేష్, పసుల కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## స్థానిక ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యం ఇవ్వాలి

బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి ని కోరిన జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కోగిల మహేష్



**ములుగు, అక్టోబర్ 5, ప్రభాతవార్త :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువకులకు అవకాశాలు కల్పించాలని కోగిల మహేష్ ఆధ్వర్యంలో యువకులు బడే నాగజ్యోతి ని కలిసి విజ్ఞప్తి చేశారు. ఉద్యమ కాలం నుండి ఇప్పటివరకు పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ ఎన్నో అక్రమ కేసులు ,నిర్బంధాలు ఎదుర్కొంటూ పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి ముఖ్యంగా యువకులకు అవకాశం కల్పించాలని వారు కోరారు. విద్యార్థి దశ నుండి ఇప్పటివరకు వారి జీవితాలను పణంగా పెట్టి పోరాటం చేస్తూ ఎన్నో త్యాగాలు చేసిన యువకులను పార్టీ కాపాడుకోవాలని యువతకు రాజకీయ అవకాశాలు కల్పిస్తే పార్టీకి మరింత లాభం చేకూరుతుందని కోగిల మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఇన్చార్జి బడే నాగజ్యోతి కచ్చితంగా యువకులకు ఉద్యమకారులకు స్థానిక ఎన్నికల్లో అవకాశాలు కల్పిస్తామని యువకుల వల్లనే పార్టీ ఈరోజు ఈ స్థాయిలో ఉందని ఖచ్చితంగా వారిని కాపాడుకునే బాధ్యత తీసు కుంటానని, త్వరలోనే యువకులతో సమావేశం ఏర్పాటు చేసి ఎక్కడెక్కడ అవకాశాలు ఇవ్వాలో ఇస్తానని అన్నారు.

# 6 గ్యారంటీల మోసాన్ని 420 హామీలను ప్రజలకు వివరించాలి

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలి
టిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి



**ములుగు, అక్టోబర్ 5 ప్రభాతవార్త :** ఆరు గ్యారంటీలు 420 హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్థానిక సంస్థల ఎన్నికల కోసం మీ ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకు లను నిలదీయాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గం ఇంచార్జి, మాజీ జెడ్పి చైర్ పర్సన్ బడే నాగజ్యోతి కోరారు. ఈ మేరకు ఆదివారం రోజున ములుగు జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు సాని కొమ్ము రమేష్ రెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి, మాజీ జడ్పీ చైర్పర్సన్ బడే నాగజ్యోతి గారు హాజరై స్థానిక సంస్థల ఎన్నికల పై మండల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు . ఈ సందర్భంగా బడే నాగజ్యోతి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆనాడు అధికారం కోసం అనేక హామీలు ఇచ్చి ఒక్కటి నెరవేర్చకుండా మోసం చేసిందన్నారు. ఆరు గ్యారెంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 22నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు అమలు చేయలేదని, ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ మోసాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లడానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ బాకీకార్డు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డును గడపగడపకు తీసుకెళ్లి ప్రజలను అప్రమత్తం, చైతన్యం చేస్తూ ఇచ్చిన హామీలు అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడిగేందుకు రావాలని కాంగ్రెస్ నాయకులను నిలదీసేలా ప్రజలకు అవగాహణ కల్పించాలన్నారు. 22నెలల కాంగ్రెస్ పార్టీ పాలనలో అక్కా చెల్లెలకు ఒక్కొక్కరికి 55వేలు, వృద్దులు వితంతులు, బీడి కార్మికులకు 44వేలు, దివ్యాంగులకు 44వేలు, ఆడబిడ్డలకు తులం బంగారం, చిన్నారులు కళాశాలకు వెళ్లే స్కూటీలు, ఫీజురియింబర్స్ మెంట్ కింద వివిధ సంస్థలకు 8వేల కోట్లు బాకీ ఉన్నట్లు ఆమె తెలిపారు. అలాగే రైతు భరోసా కింద ఒక్కో రైతుకు 76వేలు, రుణమాఫీ 80శాతం కూడ పూర్తి చేయకుండా అనేక మంది రైతులకు రెండు లక్షల చొప్పున బాకీ ఉందన్నారు. రైతు కూలీలకు 24వేలు, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి కింద 88వేలు, విద్యాభరోసా కార్డు ఇస్తమని చెప్పిన ప్రభుత్వం ఒక్కొక్కరికి 5లక్షలు, ఉచితబస్సు తో మోసపోయిన ఆటో అన్నలకు రెండేళ్లలో 24వేలు బాకీ ఉన్నట్లు వివరించారు. 200యూనీట్లు ఫ్రీ అని చెప్పినా ఎక్కడా అది అమలు కావడం లేదని, ఇల్లు లేని నిరుపేదకు ఇండ్లు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఒక్క ఇల్లు కట్టించలేదన్నారు. ఉద్యమ కారులను మభ్యపెట్టిండ్లు 250 చదరపు గజాల ఇంటి స్థలం 5లక్షలు ఇస్తమని మోసం చేశారని, రాజీవ్ యువకిరణాల పేరు నాలుగు సార్లు దరఖాస్తులు తీసుకుని దాని ఊసే ఎత్తడం లేదన్నారు. ఇలా హామీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్‌ను ఉపేక్షించుకుంటూ పోతే వాళ్ల మోసాలకు హద్దులు ఉండవని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోరిక పోమ నాయక్, సకినాల భవాని, అజ్మీర ధర్మమ్ సింగ్, ములుగు టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్, జిల్లా యూత్ అధ్యక్షుడు కోగిల మహేష్, మాజీ ఎంపీపీ భూక్య మురళి, వేల్పూరి సత్యం, కవ్వంపల్లి బాబు,వేములపల్లి బిక్షపతి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమోళి, పోరిక విజయరామ్ నాయక్, భూక్య జంపన్న, గొర్రె సమ్మయ్య, దాసరి రమేష్, దేవర నేని స్వామి రావు,మసిపెద్ది సత్యనారాయణ రావు, గండి కుమార్, ఉయ్యాల భద్రయ్య, బైకాని సాగర్, మోరే రాజన్న, ఆరిందుల కుమార్, బైకాని ఓదెలు, గడ్డమీద భాస్కర్, నేరెళ్ల శంకర్, భూక్య అమర్ సింగ్, మాదం సాగర్, అనుముల సురేష్, లింగంపల్లి రవీందర్రావు, చింత మల్లయ్య, చింత నారాయణ, మాలోత్ రవీందర్, అడ్డూరి రాజు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేడారంలో గద్దెల పనులకు మోక్షం

మంచెను, సాలహారంను చెట్లను కూలగొడుతున్న జె సి పి లు,,
ఆదివారం ప్రారంభమైన పనులు,,
మొన్న మూహుర్తం పిక్స్ చేసి నపూజారులు,,
మేడారం ప్రభావార్త ష్మీ 05



మహజాతర పనుల్లో బాగంగా గద్దెల విస్తరణ పనులకు మోక్షం కలిగింది, ఆదివారం పనులను ప్రారంభించారు. గద్దెనవెనుక బాగంలోగల మంచెను జె సి పి మిషన్లతో కూలగొట్టడం మొదలైంది, ఇదికాగానె సాలహారం పనులు రెండురోజుల్లో ప్రారంభించనున్నారు. ఎట్టకేలకు జాతర అభివృద్ది పనులను చేపట్టాలని ప్రభుత్వం యేచించింది, ఈక్రమంలొ కలెక్టర్ దివాకర్ టి ఎస్ ఖచ్చితమైన ఆదేశాలను జారీచేశారు. దేవాదాయశాఖ అధికారులు పనులను ప్రారంభించారు కాంట్రాక్టర్ ఈపనులను చేపిస్తున్నారు. పనులు ప్రారంభం కావడంతొ జాతరపనులు షురువైనాయని తొందరగానే చేస్తారనె దీమాను వ్యక్తం చేస్తున్నారు. గద్దెలపనులు ఒక దశకు వస్తె భక్తులరద్దీ పెరగకు ముందె విస్తరన చేస్తారని అంటున్నారు. ఏది ఏమైనప్పటికి ప్రతీరోజు చేసెపనులను దేవాదాయ శాఖ అధికారులు పరశీలించ వలసి ఉంటుంది, ఈపనులు ఎంత తొందరగా పూర్తయితె అంతముందస్తుగా పనులను ప్రారంభిస్తారు. కూలగొట్టడం ఒకవంతైతె, పనులను కట్టడం మరొకబాగంగా ఉంటుంది. కట్టించె మేస్త్రీలను, కూలీలను తెచ్చుకోవాలి, లేకపోతె మిషన్లను తెచ్చుకుని పనులు చేయించవలసి ఉంటుంది.

## బతుకమ్మ ఘాట్ లు శుభ్రపరిచిన మున్సిపల్ సిబ్బంది

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**

పట్టణంలోని బతుకమ్మ ఘాట్ లను మున్సిపల్ కమిషనర్ మోహన్ ఆదేశాలతో ఆదివారం శుభ్రపరచినట్లు మున్సిపల్ సిబ్బంది పేర్కొన్నారు. సద్దుల బతుకమ్మ పండుగ పురస్కరించుకుని,బతుకమ్మ ఘాట్లో సద్దుల బతుకమ్మ నిమజ్జనం చేసినందున,బతుకమ్మ ఘాట్ల నుండి ఎంగిలి పూల బతుకమ్మ లను కంపోస్ట్ యాడ్ కు తరలించడం జరిగిందని కమిషనర్ మోహన్ తెలిపారు. ఎంగిలిపూల బతుకమ్మలను కంపోస్ట్ యాడ్ కు తరలించి, ఎరువుగా తయారు చేయడం జరుగుతుందని, ఎరువును పట్టణంలోని నాటిన మొక్కలకు, డివైడర్ల పైన మొక్కలకు,నర్సరీలో పెంచుతున్న మొక్కలకు వేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్,ముజీబ్,పారిశుద్ధ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# గుంతలు పడిప్రమాదకరంగా కాటాపురం రోడ్డు,,

రోడ్డుకు పెద్ద పెద్ద గొయ్యిలతో నరకయాతన,,,
అర్ అండ్ బి అధికారులకు ఏమాత్రం పట్టింపే లేదు,
భద్రాచలం,ఖమ్మం జిల్లాలనుం చి నిత్యం ప్రయణికుల రద్దీ,,ప్రమాదాలకు గురవుతున్న వాహన దారులు,





**మేడారం ప్రభాతవార్త ళ్లీ 05**నిత్యం ప్రయణికులతో రద్దీగ కాటాపురం రోడ్డు ఉంటుందిగుంతలు పడి ప్రదానరోడ్డైన ఈ రహదారి ప్రమాదకరంగా మారింది కాటాపురం వెల్లె తాడ్వాయి క్రాస్ వద్ద కల్వర్టుకొట్టుకు పోయి పెద్దగుంత ఏర్పడింది. ఆటోలుగాని,భైకులు గాని అదుపుతప్పి పక్కకు వెల్లితె గొతిలో పడ్డట్టే అవుతుంది. ఇదిలా ఉండగా గుట్టమూల వద్ద వరదతాకిడికి రోడ్డంతా కొట్టుకు పోయి గుంతపడింది బస్సులకు, ఆటోలకు, భైకులకు నడవకుండా ఉంది .నీల్లవాగు సమీపంలో రోడ్డుపై తారంతా కొట్టకుపోయి ఎడమ, కుడివైపుల వాహనాలు నడవటానికి ఇబ్బందికరంగా మారింది. కాటాపురం నుంచి తాడ్వాయి వరకు గల ప్రదానరోడ్డు నిత్యం ప్రయణికులతో రద్దీగా ఉంటుంది. భద్రాచలం, ఖమ్మం జిల్లాల నుంచి వాహనాలలో వరంగల్ ,హైద్రాబాద్,ఇతర నగరాలకు ప్రయణిస్తున్నారు. ఈరహదారి 24 గంటలు పగలు,రాత్రితేడా లేకుండా వాహనాలు పోతుంటాయి. రైతులు, వ్యాపారులు పత్తి,మిర్చి, దాన్యం లారీలు, బోలోరాలు, డి సి ఎం లలో తీసుకెల్లుతుంటారు. ఈవిధంగా రద్దీగా ఉండే ఈ రహదారి గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. ..ఆర్ అండ్ బి అధికారుల పట్టింపేది,,? !!!!!!!!!ప్రదాన రోడ్డు పై గుంతలు పడితె పట్టింపే లేకుండా పోయిందని ఆరోపనలు వస్తున్నాయి. ఆర్ అండ్ బి అధికారులు సైతం ఈరోడ్డు నుంచి భద్రాచలు, ఖమ్మం ప్రయణిస్తున్నారు, గుంతలు పడిన దృశ్యాన్ని చూస్తు మనకెందుకులే అనెచందంగా వదిలేస్తున్నారు. రాజకీయనాయకులు, ప్రజాప్రతినిధులు కూడాప్రయణిస్తున్నారు, ఎమ్మెల్యేలు,మంత్రులు పోతుంటారు. కాని అధికారులను పురమాయించిన దాఖలాలు లేకుండా పోతున్నాయి. వేలవాహనాలు ప్రతీరోజు పోతున్నాయి. ..గుంతలు పూడ్చి పనులు చేయాలె,,!! !!!!!!!!!గుంతలు పూడ్చి రోడ్డుపనులు చేపట్టాలని వాహనచోదకులు అంటున్నారు. ప్రయణికులతో వెల్లెవాహన దారులు ఇబ్బందులు పడుతున్నామని ఆరోపుస్తున్నారు. అప్పుడప్పుడు ఆ గుంతల్లో వాహనాలు పడి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. వాహనాలు నడవలేని విదంగా గుంతలు పడ్డాయి.




# గాయపడిన వ్యక్తిని పరామర్శించిన సీతక్క తనయుడు.

రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజసూర్య,



**గోవిందరావుపేట ప్రభాతవార్త** గత వారం రోజుల క్రితం తాడ్వాయి మండలం కాటాపూర్ రోడ్డు ప్రమాదంలో గాయపడిన మొద్దులగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బీసీ సేల్ మండల అధ్యక్షుడు కడబోయిన రవి ని, ఆదివారం నాడు సీతక్క తనయుడు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజసూర్య, హన్మకొండ కళ్యాణి హాస్పటల్లో చికిత్స పొందుతున్న రవి ని పరామర్శించి వారి యొక్క ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని, ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, మెరుగైన వైద్యం అందించాలని ఆయన వైద్యలను కోరారు.ఈ కార్య క్రమంలో ములుగు జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి ్మ అనిల్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పులుగుజ్జు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష ్యం
కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం అక్టోబర్ 5:** కాంగ్రెస్ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్యమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు అన్నారు. మండల కేంద్రంలోకాంగ్రెస్ మండల స్థాయి విస్తృత సమావేశం ఆదివారంనిర్వహించారు. ఇట్టి కార్య క్రమానికి ముఖ్యఅతిథులు గా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న వసంత శ్రీనివాస్,జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్,మాజీ జడ్పీటీసీ నామ కరణ్ చందు గాంధీ,ఎర్రబెల్లి మనోజ్ కుమార్ తదితరులు హాజరైనారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు గారు మాట్లాడుతూ. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇప్పటికే రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్యత నాయకులు, కార్యకర్తలదేనన్నారు బీఆర్ఎస్ నేతలు పదేండ్లలో రాష్ట్రంలో ఆర్థిక, పాలన వ్యవస్థలను విధ్వంసం చేశారని, వాటిని ప్రణాళిక ప్రకారం సరిచేసుకుంటూ ప్రజా ప్రభుత్వం ముందుకెళుందని అన్నారు రాష్ట్రంలోని రైతులు, మహిళలు, యువత కోసం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయని తెలిపారు. బీసీలకు సామాజిక న్యాయం అందించాలనే తపనతో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడెకరాల భూమి. రుణమాఫీని పదేండ్లలో పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీలు, సర్పంచులు, జడ్పీటీసీలుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని,. రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసి, ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దక్కిందన్నారు. పేద కుటుంబాలకు 200 యూనిట్లు ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే అన్నారు. రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం ఇచ్చి ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి సీతక్క అని కొనియాడారుఈ కార్యక్రమంలో ,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు, మండల ఉపాధ్యక్షులు ఎండీ రియాజ్ వీసం నర్సయ్య,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దొంగిరి మధుబాబు, టౌన్ అధ్యక్షులు ఎండీ సులేమాన్,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గద్దల నవీన్,టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండారి లక్కీ,గికూరు భాగ్య,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చేల వినయ్ కుమార్,మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కర్నె సత్యం, మండల బీసీ సెల్ అధ్యక్షులు కుదురుపాక శ్రీనివాస్,మామిడి రాంబాబు,పిఎసిఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి, కొండగొర్ల పోషాలు,పడిదాల హన్మంత్,నగవత్ కిరణ్,టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్, గణేష్,చంటి,తిప్పనపెల్లి రవీందర్,వావిలాల సుదర్శన్,టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు వలస తిరుపతి,కుక్కల రాములు,ఎండీ సిరాజ్, కట్కూరి రాధిక, కర్ల అరుణ, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ

ప్రభాతవార్త ఏటూరు నాగారం అక్టోబర్ 5:



బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను ఎండగడుతూ మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు ఆదివారం ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రజలకు వివరిస్తూ కార్డులను పంపిణీ చేసినట్లు బిఆర్ఎస్ నాయకులు తెలిపారుఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి , పిఎసిఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్,ములుగు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఖాజా పాషా , తాడూరి రఘు, సీనియర్ నాయకులు సప్పిడి రాంనర్సయ్య, కుమ్మరి చంద్రబాబు, జాడి భోజరావు, వావిలాల పోశయ్య, వావిలాల రాంబాబు, వావిలాల ముత్తయ్య, దేపాక శ్రీరామ్, వావిలాల కిషోర్, మాదరి చంద్రమొగిలి, తాళ్ల పెల్లి మోహన్, భాస శరత్, ఆకునూరి విశ్వంత్ రాము, కమ్మర్ సత్తి తదితరులు పాల్గొన్నారు .

# మంగపేట జెడ్పీటీసీ ఇండిపెండెంట్ అభ్యర్థిగా కోడెల జ్యోతి.

మండల ప్రజలకు అండగా ఉంటా. కోడెల నరేష్.

**మంగపేట అక్టోబర్ 5, ప్రభాతవార్త.** మంగపేట మండలానికి జనరల్ మహిళ జడ్పీటీసీ కి కేటాయించడం తో ఆస్థానానికి రాజకీయ పార్టీలకు అతీతంగా పోటీ చేయాలని, మండల ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే త్వరలో జరగనున్న జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేయాలని దానికి మీ అందరి సహకారం కావాలని జెడ్పీటీసీ అభ్యర్థి జ్యోతి కోరారు. రాజకీయ నాయకులు నేను అంటే నేను అనే పోటా పోటీగా ఉన్నారు మంగపేట మండలంలో నర్సాపూర్ బోర్ గ్రామం నుండి జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కోడెల నరేష్ భార్య కోడెల జ్యోతి ఇండిపెండెంట్ గా బరిలో దింపడానికి సిద్ధం అవుతున్నామని యూత్ నాయకులు ప్రజా సేవకుడు ప్రజలకు అందుబాటులో ఉంటాడు ప్రజల సమస్యల గురించి మాట్లాడుతాడు



ప్రజలే నాకు ముఖ్యం ప్రజలకు ఏ చిన్న ఆపద వచ్చిన సమస్య వచ్చిన సహకారం గా ముందుంటున్నారు ఇలాంటి వ్యక్తినీ నిలపెట్టుకొని అందరం కలసి గెలిపించుకుందాం అని ఆలోచనలో చూస్తున్నారని మంగపేట మండల యువత జడ్పీటీసీకి పోటీ చేసే అవకాశాలు ఉన్నందున ప్రజల తమకు సహకరిస్తారని, ప్రజాసంఘాల నాయకులు మంగపేట ప్రజలు మావెంటే ఉన్నారని అంటున్నారు. మండలం లో ఏ సమస్య వచ్చిన మన సమస్యలు తీరుస్తాడు ప్రజలకోసమే ప్రజల సమస్యలకోసమే పని చేస్తాడు ఇలాంటి వాళ్ళను మనం జడ్పీటీసీ గా నిలపెట్టుకొని గెలిపించుకుంటే మంచిది అని ప్రజల నుండి మంచి స్పందన ఉందని జ్వాలా ట్రస్ట్ సభ్యులు తెలుపుతున్నారు.

# నేటి నుండి గంగాధర క్యాంప్ ఆఫీసులో అందుబాటులో ఎమ్మెల్యే

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం నేటి నుండి గంగాధర మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అందుబాటులో ఉంటు న్నారు ఈ మేరకు కరీంనగర్లో ఉన్న అద్దె నివాసము మరమ్మత్తు లు ఉండడం తో ఆయన గంగాధర ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అందు బాటులో ఉంటున్నట్లు విశ్వాసిని సమా చారం నియోజకవర్గం లోని ప్రజ లందరికీ గంగాధర అందుబాటులో ఉంటున్నందున అక్కడే ఉంటానని నియోజకవర్గం లోని ప్రజలు గాని నాయకులు గాని తమ సమస్యలను తెలుపుకోవచ్చని తెలిపారు ప్రజలకు అందుబాటులో ఉండడమే తన కర్తవ్యం అని పేర్కొన్నారు ప్రజల మాటను శిరసా వహిస్తారని తెలిపారు ఈ అవకాశాన్ని నియోజక వర్గం లోని ప్రజలు నాయకులు అధికారులు వినియోగించుకోవాలని కోరారు

# హనుమకొండ బస్టాండ్ లో పెరిగిన ప్రయాణికుల రద్దీ

ఉప్పల్ కు అదనంగా 300 ఎక్స్ట్రా ట్రిప్పులు

రీజినల్ మేనేజర్ పర్యవేక్షణలో ట్రాఫిక్ క్లియర్ చేస్తున్న ఇతర అధికారులు

అక్టోబర్ 5, (ప్రభాతవార్త, హన్మకొండ టౌన్





:హనుమకొండ బస్టాండుకు దసరా తిరుగు ప్రయాణికుల రద్దీ మొదలైంది. దసరా పండుగకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి హనుమకొండ మరియు ఇతర ప్రాంతాలకు వచ్చిన దసరా ప్రయాణికులు దసరా సెలవులు అయిపోవడంతో తిరుగు ప్రయాణమయ్యారు. వరంగల్ జిల్లాలోని ఇతర ప్రాంతాల నుండి ప్రయాణికులు హనుమకొండ బస్టాండ్ కు వేలాది మంది రావడంతో ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను పర్యవేక్షణలో ట్రాఫిక్ రద్దీని క్లియర్ చేయడానికి ఇతర అధికారులు, సూపర్వైజర్లు కంట్రోలర్లు, సిబ్బంది సమాయత్తమై ట్రాఫిక్ క్లియర్ చేస్తున్నారు. ప్రత్యేకంగా రీజినల్ మేనేజర్ డి. విజయభాను, డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఆపరేషన్స్ కేశరాజు భాను కిరణ్, వరంగల్ 1, వరంగల్ 2, హనుమకొండ డిపో మేనేజర్లు, హన్మకొండ బస్ స్టేషన్ మాస్టర్ బస్టాండ్ లో రద్దీ ఉన్న పాయింట్ల వద్దకు బస్సులను పంపించి ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం దగ్గరుండి రవాణా చేస్తున్నారు. రీజినల్ మేనేజర్ ప్రత్యేకంగా ప్రయాణికులతో ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణించాలని, ప్రైవేట్ వాహనాల లో ప్రయాణించవద్దని, అందువలన ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున ప్రజలందరూ ఆర్టీసీ బస్సులు ప్రయాణించి ఆర్టీసీ ఆదరించాలని, ప్రయాణ సదుపాయాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని రీజినల్ మేనేజర్ అన్నారు. ట్రాఫిక్ క్లియరెన్స్ కొరకు ఉప్పల్ కు రెగ్యులర్ గా తిరుగుతున్న బస్సులతోపాటు రద్దీ దృష్ట్యా అదనంగా 300 ట్రిప్పులు ఉప్పల్ కు వేసామని రీజనల్ మేనేజర్ తెలియజేశారు. కార్యక్రమంలో వరంగల్ 1 డిపో మేనేజర్ అర్పిత, హనుమకొండ డిపో మేనేజర్ ధరమ్ సింగ్, అసిస్టెంట్ మేనేజర్లు సంతోష్ కుమార్, భవాని, స్టేషన్ మాస్టర్ ఏపీ కుమార్ లతోపాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రెండవ బాసరలో ఘనంగా శ్రీ సరస్వతి యజ్ఞము

ధర్మసాగర్ అక్టోబర్ 5 (ప్రభాతవార్త):



ధర్మసాగర్ మండలం రాయగూడెం గ్రామంలో వాస్తు శిల్పి రామగిరి సోమలింగం సోమలక్ష్మి ్మ దంపతులచే నిర్మించబడి రెండవ బాసర క్షేత్రంగా విరాజిల్లబడుతున్న శ్రీ సరస్వతి మాత దేవాలయంలో ఆదివారం కీర్తి శేషులు అష్టకాల నరసింహా రామశర్మ చే నిర్మించబడిన శ్రీ సరస్వతీ క్షేత్రం అనంతసాగర్ సిద్దిపేట జిల్లా ఆయన కుమారుడు అష్టకాల విద్యా మనోహర శర్మ అధ్యక్షతన శ్రీ సరస్వతి 510 వ యగ్నము నాగరాజ శర్మ శ్రీధర శర్మ అయ్యగార్ల పౌరహిత్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ యజ్ఞానికి యజ్ఞకర్తలుగా జనగామ జిల్లా తరిగొప్పుల గ్రామానికి చెందిన జీడిగ అరుణ కృష్ణమూర్తి దంపతులు వ్యవహరించారు. ఈ సందర్భంగా అష్టాకాల విద్యా మనోహర శర్మ మాట్లాడుతూ తమ తండ్రికి సరస్వతి దేవి కలలో కనిపించి క్షేత్రం నిర్మించాలని సూచించిందని అనువైన స్థలమును పరిశీలించి శ్రీ సరస్వతి క్షేత్రమును సిద్దిపేట జిల్లాలోని అనంతసాగర్ లో నిర్మించారని అప్పటినుండి ప్రతి సంవత్సరము దాదాపు 30 సంవత్సరాలుగా శ్రీ సరస్వతి క్షేత్ర యజ్ఞం రాష్ట్రంలోని పలు హిందూ దేవాలయాలలో ధర్మకర్తల కోరిక మేరకు శ్రీ సరస్వతి యగ్నాలు నిర్వహిస్తున్నారని నా తండ్రి తదానంతరం ఆ బాధ్యతను నేను తీసుకొని చేస్తున్నానని చెప్పారు. భక్తుల కోరిన కోర్కెలు తీర్చే సరస్వతి మాత క్షేత్ర అభివృద్ధి అంతా భక్తుల వల్లనే సాధ్యమైందని అన్నారు. ఈ యజ్ఞంలో రాయగూడెం సరస్వతి మాత దేవాలయ అర్చకులు ఎర్రోజు వీరన్న చారి విక్రమాచారి ఎదులాపురం నరేంద్రచారి సోమేశ్వర ఆలయ అర్చకులు రామ బ్రహ్మాచారీ వాస్తు బ్రహ్మ రామగిరి సోమలింగం సోమలక్ష్మి ్మ దంపతుల కుమారుడు పుష్పక్ తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి భక్తులు పాల్గొన్నారు. శ్రీ సరస్వతీ మాత కృపా కటాక్షాలకు పాత్రులయ్యారు.

## కరాటే వరల్డ్ రికార్డ్ లో విజేతలు నిలిచిన విద్యార్థులు

అక్టోబర్ 5 కాజీపేట్ మండల్(ప్రభాతవార్త)



ఉమ్మడి వరంగల్ పట్టణానికి చెందిన కియో జపాన్ ఫోటోకాన్ కరాటే ఉమ్మడి వరంగల్ అసోసియేషన్, వ్యవస్థాపక అధ్యక్షుడు, ఐ.రామ్మోహన్ రెడ్డి కి అరుదైన గౌరవం దక్కింది. కరాటేలో వరల్డ్ రికార్డుగా చెప్పుకునే కరాటే వరల్డ్ రికార్డ్ లో ఆయన స్థానం సంపాదించారు. అక్టోబర్ 5వ తేదీన చెన్నైలోని తాంబరంలోని స్వీట్ కాలేజ్‌లో ప్రపంచ కరాటే మా స్టార్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే వరల్డ్ రికార్డ్స్ కార్యక్రమంలో 5 వేల మంది కరాటే మాస్టర్లు పాల్గొన్నారు. ఇందులో ఐ.రామ్మోహన్ రెడ్డి వద్ద శిక్షణ పొందిన ఐదుగురు కరాటే విద్యార్థులు తెలంగాణ రాష్ట్రం హన్మకొండ జిల్లా, కాజీపేట్ దర్గాకు చెందిన కరాటే వరల్డ్ రికార్డ్ లో డి.శ్రావ్యశ్రీ, ఎన్.మహాలక్ష్మి ్మ, డి.పునీత్ శ్రీరాజ్.విజేతలు నిలిచారు. ఈ క్రమంలోనే కరాటేను వృత్తిగా భావించి కరాటేలో ఎంతోమందికి శిక్షణ ఇస్తున్న ఐ.రామ్మోహన్ రెడ్డి కరాటే వరల్డ్ రికార్డులో స్థానం కలిగినందుకు అభినందనలు వ్యక్తం చేశారు. తెలంగాణలోని పలు జిల్లాలకు చెందిన వేలాది మందియువతి, యువకులకు కరాటేలో శిక్షణ అందించారు. ఈ సందర్భంగా కరాటే వరల్డ్ రికార్డుల్లో స్థానం సంపాదించిన ఐ.రామ్మోహన్ రెడ్డి మాస్టర్ కు విద్యార్థులకు, పలువురు అభినందించారు

## యశోద హాస్పిటల్ హైటెక్ సిటీలో డిబిఎస్ క్లినిక్

అక్టోబర్ 5, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



;పార్కిన్సన్ వ్యాధి (వనుకుడు వ్యాధి) ప్రపంచంలో అత్యంత సాధారణ న్యూరో జనరేటివ్ వ్యాధి. ఇది మన భారత దేశంలో ప్రతి ఒక్క లక్ష జనాభాలో 42 నుండి 60 శాతం ప్రజలు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. ఈ వ్యాధి లక్షణాలు బిపి, షుగర్ లాగా జీవితాంతం ఉంటుంది. ఈ సమయములో యు ఎస్ ఎఫ్ డి ఏ మరియు డి జి సి ఐ ప్రయాణం పొందిన ఏకైక చికిత్స ( డీప్ బ్రెయిన్ స్టిములేషన్) ఈ డిబిఎస్. ఈ వ్యాధి లక్షణాలు సమర్థవంతంగా తగ్గించవచ్చును. డిబిఎస్ 30 సంవత్సరాల పాటు ఉపయోగించబడింది, మరియు జీవన పరిణామాలు మెరుగుపర చడంలో అద్భుత ఫలితాలు చూపిస్తుంది. ఇది మెదడులో నిర్దిష్ట భాగంలో ఎలక్ట్రాడా అమర్చడం మరియు వాటిని చాతిలోని చిన్న పరికరానికి కనెక్ట్ చేయడం ద్వారా చేసే ప్రక్రియ హైదరాబాద్ హైటెక్ సిటీ లోని యశోద హాస్పిటల్ లో పార్కిన్సన్ వ్యాధి మరియు చలన రుగ్మతల డైరెక్టర్ ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ రూపం పార్గహిన్, మరియు సీనియర్ క్లినికల్ డైరెక్టర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ రాజేష్ అలుగోలు, మరియు రిజిస్టర్ డాక్టర్ వి వి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీం చేత చలన రుగ్మతల వ్యాధుల కొరకు సంప్రదించవచ్చును. డీబీఎస్ ద్వారా పార్కున్సన్ రోగుల జీవిత పరిమాణాలను మెరుగుపరచవచ్చు. . భారతదేశంలోని అతిపెద్ద వైద్య సదుపాయము లో ఒకటిగా భావిస్తూ తెలంగాణలోని హైదరాబాదులో 4000 వేల పడకల సామర్థంలో 20 లక్షల చదరపు అడుగుల విస్తరణములో విస్తరించి ఉంది. సరసమైన ఖర్చులతో యశోద హాస్పిటల్ ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తుందని డాక్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ తో పాటుగా సాయి వెంకట్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## గురు బ్రహ్మ అవార్డ్ అందుకున్న సత్య ప్రకాశ్ రావు

అక్టోబర్ 5, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



నయీం నగర్ ప్రాంతానికీ చెందిన సర్కార్ బడి పంతులు కూరపాటి సత్య ప్రకాశ్ రావు కరీంనగర్ కు చెందిన ( జి.ఆర్.ఎస్ గురువులు విద్యార్థులు పేరెంట్స్ ) ఇండియా అనే స్వచంద సంస్థ వారు అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురుబ్రహ్మ అవార్డు అందజేసినట్లు సంస్థ వ్యవస్థాపకుడు గంగారపు మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు.. ప్రతీ సంవత్సరం 2 తెలుగు రాష్ట్రాలలో ఉపాధ్యాయ వృత్తి తో పాటు పలు సామాజిక సేవలు అందిస్తున్న వారిని గుర్తిస్తూ... వారిని ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ అవార్డులు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సత్య ప్రకాశ్ రావు ఆపదలో ఉన్న వారికి ఇప్పటి వరకు 26 సార్లు రక్త దానం చేయడంతో పాటు ఎన్నో సామాజిక సేవలు అందించడం అభినందనీయమన్నారు. సత్య ప్రకాశ్ రావు కు అవార్డు రావడం పట్ల తెలంగాణ మున్నూరుకాపు సంఘం నాయకులు, బంధుమిత్రులు, స్నేహితులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆర్టీసీ అమరుల సాక్షిగా సేవ్ ఆర్టిసి ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సి హెచ్ ఆర్ చందర్ పిలుపు

అక్టోబర్ 5, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:గత ప్రభుత్వ నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా సంస్థ పరిరక్షణ, కార్మికుల హక్కుల సంరక్షణ కోసం 55 రోజుల పోరాటం 34 మంది బలిదానాలు అయినా చెల్లించని నియంత పాలన. సమ్మె కార్మికుని హక్కు అలాంటి సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి రకరకాల ఎత్తుగడలు చేసినా కూడా బెదర కుండా అదరకుండా అలుపెరగని పోరాటం చేసి దేశ చరిత్రలోనే చరిత్రాత్మకమైన సమ్మె తెలంగాణ రోడ్డు రవాణా సంస్థలో కార్మిక వర్గం పిడికిలెత్తి ప్రభుత్వం మెడలు వంచి సాధించిన గొప్ప విజయం. అట్టి పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల స్మరించుకుంటూ వారికి విప్లవ అభివందనాలు తెలియజేస్తూ భవిష్యత్తులో వారి ప్రాణ త్యాగాలను స్మరించుకుంటూ మరో పోరాటానికి సిద్ధం కావాలని ఈ సేవ్ ఆర్టీసీ నినాదంతో సంఘాల కు అతీతంగా పోరాటానికి సిద్ధం కావాలని విజ్ఞప్తి చేస్తూ జోహార్ అమరవీరులకు అని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్. రామ్ చందర్ పిలుపునిచ్చారు.

## ఓట్ చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ

అక్టోబర్ 5 కాజీపేట్ మండల్(ప్రభాతవార్త)

వర్ధన్నపేట నియోజకవర్గం టేకులగూడెం గ్రామంలోఏఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఓట్ చోరీ కి వ్యతిరేకంగా గ్రామ గ్రామాన సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా,టేకులగూడెంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్‌కార్పొరేషన్,చైర్మన్,జంగా. రాఘవరెడ్డి,పాల ్గొని,మాట్లాడుతూ,బిజెపి,ఇసి మధ్య కుమ్మక్కు ద్వారాఎన్నికలలో "భారీ నేరపూరిత మోసం"జరిగిందని రాహుల్ గాంధీ చేసిపేలుడుఎ ాదనలనుపునరుద్ఘాటించే వీడియో కూడా ఉంది.కర్ణాటకలోని ఒక నియోజకవర్గంలో జరిగివిశ్లేషణను ఆయఉదప ారించారు.అది "రాజ్యాంగానికి వ్యతిరేకంగా చేసిన నేరం" అన్నారు.అని ప్రజలకుతెలియపరిచారు.ఈ పోర్టల్లో ఓటు మన ప్రజాస్వామ్యానికి పునాది అని చెప్పే సందేశం కూడా ఉంది,కానీ దానిపై "ఎన్నికల కమిషన్ సహకారంతో బిజెపి క్రమబద్ధమైన దాడి"జరిగింది.ఓట్ చోరీ కి పాల్పడి కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చింది అన్నారు. బిజెపి ఎలా ఓట్ చోరీ చేసిందో ప్రజలకుతెలియపరిచారు.ప్రతి గ్రామం నుంచి వందల పైగా సంతకాల సేకరించాలి.రానున్న ఎలక్షన్ లో రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిని చేయడమే ప్రధాన లక్ష ్యం అని జంగా.రాఘవరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు,తదితరులు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు

# రిటైర్మెంట్ ఉద్యోగుల పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

**రిటైర్డ్ ఎంప్లాయిస్ బకాయిల సాధన సమితి**

**ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ**

**రిటైర్డ్ ఎంప్లాయీస్ బకాయిల సాధన కమిటీ ఏర్పాటు**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

రిటైర్డ్ ఎంప్లాయిస్ బకాయిల సాధన సమితి తెలంగాణ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం సర్వసభ్య సమావేశం అడ్ హాక్ కమిటీ అధ్యక్షులు ఎస్. ధర్మేంద్ర అధ్యక్షతన సమావేశం నిర్వహించబడినది. ఈ సమావేశంలో వక్తలు కడారి భోగేశ్వర్ , దేవదాసు,, గఫార్ మహాబూబా అలీ చంద్రమోళి మాట్లాడుతూ మార్చి 2025 నుండి సెప్టెంబర్ వరకు రిటైర్ అయిన ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం చెల్లించాల్సిన రిటైర్మెంట్ బకాయిలను 18 నెలలు గడిచిన చెల్లించకపోవడం దారుణమని, పెన్షనర్లను మానసికంగా వేధించడమేనని, తీవ్ర అనారోగ్యానికి గురి చేయడం ప్రభుత్వానికి సరియైనది కాదని వక్తలు డిమాండ్ చేశారు. మార్చి 2024 నుండి సెప్టెంబర్ 2025 వరకు



పెన్షనర్లకు బకాయి పడ్డ పెండింగ్ బకాయిలన్నింటిని వెంటనే చెల్లించాలని వక్తలు డిమాండ్ చేశారు. ఇప్పటివరకు రిటైర్ అయిన ఉద్యోగులకు బకాయిలు చెల్లించకపోవడంతో పిల్లల పెండ్లి చేయలేక, ఇల్లు కట్టుకోలేక, చేసిన అప్పులు తీర్చలేక,బ్యాంకు ఈయంఐ లు చెల్లించలేక నానా ఇబ్బందులకు గురిఅవుతూ, ఆరోగ్యాన్ని బాగు చేసుకోలేని దయనీయమైన స్థితిలో ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపుగా 25 మంది రిటైర్డ్ అయిన పెన్షనర్లు చనిపోవడం జరిగినది. కొంతమంది పెన్షనర్లు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా కోర్టు ఆదేశాల మేరకు కొద్ది మందికి బకాయిలు చెల్లించారు. ఇంకా చాలామందికి చెల్లించాల్సి ఉన్నది. కోర్టుకు వెళ్ళని వారు వేల సంఖ్యలో ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపుగా 10000 మంది రిటైర్డ్ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వము గౌరవ ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు కొంతమందికి బకాయిలను చెల్లించడం జరిగినది. 18 నెలల నుండి బకాయిలు చెల్లించలేని కారణంగా పెన్షనర్లు విసిగి, వేసారి చివరికి రిటైర్డ్ ఎంప్లాయిస్ బకాయిల సాధన సమితి ని ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దాదాపుగా 70 మంది పెన్షనర్లు హాజరు అయ్యారు సమావేశం అనంతరం పూర్తిస్థాయిలో రిటైర్డ్ ఎంప్లాయిస్ బకాయిల సాధన సమితి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లాకు క్రింది కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది గౌరవ అధ్యక్షులుగా శ్రీదర్ల అధ్యక్షులుసాధన సమితి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి గౌరవ అధ్యక్షులుగా యం.చంద్రమోళి, అధ్యక్షులుగా శ్రీదర్ల ధర్మేంద్ర, అసోసియేట్ అధ్యక్షులుగా అసోసియేట్ అధ్యక్షులుగా కందుకూరి దేవదాసు, ఎం.డి. మహబూబ్ అలీ, ప్రధాన కార్యదర్శిగా కడారి భోగేశ్వర్, జాయింట్ సెక్రెటరీలుగా ఎం.డి. అబ్దుల్ గఫార్, ఎం. దామోదర్, ఉపాధ్యక్షులుగా సంకా బద్రి నారాయణ, ఎస్.గోవర్ధన్, పి.సంజీవరెడ్డి,లక్ష్మయ్య, కార్యదర్శులుగా ఎస్.విష్ణు వర్ధన్, పి.సోమయ్య, పి.రమణారెడ్డి, జి.కిషన్ నాయక్,దుర్గం రవి,ఇంద్రసేనా రెడ్డి, బి.అశోక్ కుమార్, ట్రెజర్ సూరం కుమార స్వామి, టి.రఘు వీర్, తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే కిరాణం.. అమ్మేది మద్యం..!

**- పల్లెల్లో జోరుగా బెల్ట్‌షాపుల దందా**

**- వైన్‌షాపులకు అనుబందంగా అక్రమ సిట్టింగ్‌లు**

**- నిషేధం ఉన్నరోజుల్లో జోరుగా విక్రయాలు**

**- నిద్రావస్థలో ఆబ్కారీశాఖ**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

తాగేందుకు బుక్కెడు నీరులేని పల్లెలు ఉన్నాయి.... కానీ, మందు దొరకని పల్లెలు మాత్రం కనిపించడంలేదు..... పల్లెల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది. దీంతో పల్లెలు, మారుమూల గ్రామాలు మత్తులో జోగుతున్నాయి..... గ్రామాలు, తండాల్లో పుట్టగొడుగుల్లా బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అనేకమంది బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులుచేసి తాగడంతో కుటుంబాలు వీధి పాల వుతున్నాయి. జిల్లాకేంద్రంతో పాటు మండలకేంద్రంతో సహా గ్రామాల్లో బహిరంగంగానే బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. అనుమతి పొందిన వైన్‌షాపుల నుంచే వందలసంఖ్యలో మద్యం బాటిల్లు బెల్టు దుకాణాలకు తరలిస్తున్నట్లు నిఘావర్గాలు పేర్కొంటున్నాయి. సంబంధిత ఎక్సైజ్‌శాఖ అనుసంధానంలో, బెల్టు దుకాణాల నిర్వహణకు ప్రోత్సాహం ఉందని విమర్శలు వెలువెత్తుతున్నాయి. గ్రామాలు, తండాల్లో బెల్ట్‌షాపులు కొనసాగుతూ ప్రజలు మత్తులో చిత్తవుతున్నా.. నిరోధించాల్సిన సంబంధిత శాఖఅధికారులు చోద్యం చూస్తున్నారు. ఓవైపు గుడుంబా మానేసిన వారికి ప్రభుత్వం స్వయంఉపాధి మార్గాలతో జీవన ఉపాధి కల్పిస్తుంటే మరోవైపు బెల్ట్‌షాపులు పల్లెప్రజలను మత్తులో ముంచెత్తుతున్నాయి. కానీ ఆబ్కారీశాఖ అధికారులు మాత్రం కన్నెత్తి కూడా చూడటంలేదనే ఆరోపణలు ఉన్నాయి.

**- వైన్ షాపులకు అనుబంధంగా...:**

మద్యం విక్రయాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుండటంతో వైన్‌షాపుల నిర్వాహకులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఒక్కో వైన్‌షాపు పరిధిలో కనీసం 30చొప్పున బెల్టు షాపులు అనుబంధంగా పని చేస్తున్నాయని సమాచారం. తమ టార్గెట్లు చేరుకునేందుకు బెల్టు షాపులను ఏర్పాటు చేయిస్తూ, అక్రమంగా మద్యం అమ్మకాలు సాగించేలా వైన్షాపుల నిర్వాహకులే ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వైన్ షాపుల నుంచి ఎమ్మార్పీ ధరలకు కొనుగోలు చేస్తున్న బెల్టు షాపుల నిర్వాహకులు.. ఒక్కో క్వార్టర్ బాటిల్‌పై రూ.20 అదనంగా వసూలు చేస్తూ అమ్మకాలు సాగిస్తున్నారని, పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ఎక్కడ చూసినా బెల్టు షాపులు దర్శన మిస్తున్నాయి. బెల్టు షాపుల్లో సిట్టింగ్ ఏర్పాట్లు చేస్తున్నా.. పట్టించుకునేవారు లేరు. ఆహార పదార్థాలు తయారు చేస్తూ మందుబాబులకు అందజే స్తున్నారు. బెల్టుషాపుల మధ్య పోటీ పెరగడంతో కస్టమర్లను ఆకర్షించేందుకు ఇళ్లలోనే ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. బార్ అండ్ రెస్టారెంట్ల మాదిరిగా బెల్టు షాపుల్లో చికెన్, మటన్, గుడ్లు, ఆమ్లెట్, తదితర ఆహార పదార్థాలను వండి అందజేస్తున్నారు.

**-పేరుకే కిరాణా దుకాణం.. లోపల మద్యంవ్యాపారం...:**

అనేకమంది పేరుకే కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారని సమాచారం. సొంత ఇళ్లలో పెద్ద ఫ్రిజ్‌లో పెట్టుకొని మరీ విక్రయిస్తున్నారని, వైన్‌షాప్‌ల యజమానులు ఆటోల ద్వారా మద్యాన్ని ఊరూరా సరఫరా చేస్తున్నారు. తమకు కేటాయించిన గ్రామాలకు నిత్యం ఆటోలు అలాగే బైకుల ద్వారా పేరు మోసిన బ్రాండ్లను పంపించి సొమ్ము చేసుకుంటున్నారని, అన్ని మండలకేంద్రాలతో పాటు గ్రామాల్లో కొనసాగుతున్న బెల్టుషాపుల యజమానుల దగ్గర నుంచి ఎక్సైజ్ అధికారులు, డబ్బుల వసూలుకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నిబంధనల ప్రకారం ఎక్కడ కూడా బెల్టుషాపును నిర్వహించకూడదు. అయితే ఎక్సైజ్ అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నా, కిందిస్థాయి సిబ్బంది మాత్రం నెలనెలా మామూ ళ్లు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఎక్సైజ్ అధికారులు కాకుండా గతంలో జిల్లాలో పోలీస్‌శాఖ ప్రతీగ్రామంలో ఎన్నిబెల్టు షాపులు ఉన్నాయో గుర్తించిందని, అయితే మండలాల్లో అధికారులు కూడా నెలవారీగా మామూళ్ళు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు బహిరంగంగానే వ్యక్తం అవుతున్నాయి. స్వాతంత్ర్య, గణతంత్ర, గాంధీ జయంతి తదితర సెలవు రోజుల్లో ముందురోజే బెల్ట్ షాపుల నిర్వాహకులు ఆటోలలో లక్షల విలువ చేసే మద్యం స్టాక్ తీసుకునివచ్చి సెలవు దినాల్లో ఎలాంటి భక్తి, భయం లేకుండా మద్యం విక్రయాలను సాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇదంతా సాగుతున్నా సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపట్ల మండల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. విచ్చలవిడిగా బెల్టుషాపుల్లో మద్యం విక్రయాలు కొనసాగుతున్నా అబ్కారీశాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవ హరిస్తున్నారు. అడ్డూ అదుపు లేకుండా అక్రమంగా మద్యం విక్రయాలు జరుగు తున్నా పట్టించు కోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. వైన్స్, బెల్టు షాపుల నుంచి మామూళ్లు అందుకుంటున్న అబ్కారీశాఖ అధికారులు మద్యం మత్తులో జోగుతున్నారనే ప్రచారం కూడా జోరుగానే సాగుతోంది.

## వరంగల్ వార్త

# దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క

సంగెం, అక్టోబర్ 5, ప్రభాతవార్త




పరకాల నియోజకవర్గంలోని సంగెం మండలానికి చెందిన మంత్రి సీతక్క అనుచరుడు సదానందం గౌడ్ తండ్రి బొమ్మగాని రాములు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన సందర్భంగా ఆదివారం రోజున జరిగిన దశదిన కార్యక్రమానికి మంత్రి దనుసరి అనసూర్య(సీతక్క) పాల్గొని స్వర్గస్తులైన రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించి వారి కుటుంబానికి మంత్రి సీతక్క తమ ప్రగాడ సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నిరుపేద కుటుంబానికి చెందిన సదానందం గౌడ్‌ను ఓదార్చుతూ తమకు అండగా ఉంటానని, అన్ని విదాలుగా ఆదుకుంటామని ఆమె ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి, ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ అచ్చ నాగరాజు, మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కందకట్ల నరహరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులి సాంబయ్యగౌడ్, నాయకులు ఆగపాటి రాజ్‌కుమార్, మెట్టుపెల్లి రమేష్, వివిధ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మెట్టుపెల్లి ఏలియా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంగెం మాజీ సర్పంచ్ గుండెటి ఎల్లయ్య, వీరితో పాటు పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొదటి సారిగా సంగెం మండల కేంద్రానికి రావడంతో సీతక్కను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొద్ది సేపు నాయకులు, కార్యకర్తలతో ముచ్చటిస్తూ స్థానిక ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ గెలుపు కోసం ప్రతి గ్రామ సర్పంచ్ ఎంపిటిసిలను, జడ్పిటీసీలను ఎలాంటి వర్గ విబేదాలు లేకుండా అందరి కలిసి సమైఖ్యతతో పనిచేస్తూ అత్యధిక స్థానాలను గెలిపించుకోవాలని, గెలిచే వారిని మాత్రమే పోటీలో నిలబెట్టాలని సూచనలు చేశారు.

# పిల్లల ఆసుపత్రిని ప్రారంభించిన ఎంఎల్‌ఏ

భూపాలపల్లి, అక్టోబర్05, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలోని మంజూర్‌నగర్‌లో స్టార్ పిల్లల ఆసుపత్రిని ఆదివారం స్థానిక ఎంఎల్ఏ గండ్ర సత్య నారాయణ రావు ప్రారంభించారు. ఈసందర్భంగా పూజ కార్యక్రమాల్లో పాల్గోని ఆసుపత్రిని ప్రారంభించటం జరిగింది. ఈకార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, కాంగ్రేస్ పార్టీ నాయకులు అప్పం కిషన్, పిప్పాల రాజేందర్, అన్వర్ తదితరులు పాల్గోన్నారు. అనంతరం మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి సైతం హాజరై ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గోన్నారు. ఆయన వెంట నాయకులు కటకం జనార్ధన్, సెగ్గెం సిద్దూ, మాజీ కౌన్సిలర్ బద్ది సమ్మయ్య తదితరులు పాల్గోన్నారు.



# దావత్ ఇద్దామా... వద్దా..!?

**- కోడ్ అమలులోకి వచ్చినా డైలమాలోనే ఆశావహులు**

**- రిజర్వేషన్ కలిసొచ్చినా పార్టీపట్ల సందేహాలు..!**

*రఘునాథపల్లి, అక్టోబరు 5 ప్రభాతవార్త :*

ఏమే.. ఎల్లన్న ఎట్లన్న రిజర్వేషన్ నీదిక్కే అచ్చే..... ఇంకేమున్నదే గెల్సుడుకూడా నువ్వే గెలుస్తవ్.... సప్పుడుకకా మనోళ్లందరికీ దావతిచ్చెయ్యే.. అని దగ్గరోళ్లు అడుగుతుంటే ఆశావహులు మాత్రం ఎటూ చెప్పలే కపోతున్నారు.. ఇప్పటికే రిజర్వేషన్లు ఖరారైనా, ఎన్నికలకోడ్ అమలులోకి వచ్చినా.. ఇంకా డైలామాలోనే ఉన్నారు. ఈనెల 8న హైకోర్టు ఇచ్చేతీర్పు ఎట్లుంటదో, ఈ ఎన్నికలు కొనసాగుతాయా.. లేక వాయిదా వేస్తారా..? అన్న కోణంలో ఆశావహులు ఆలోచిస్తున్నారు. రిజర్వేషన్ కలిసొచ్చినా.. పార్టీ తననే నిలబెడుతుందా.. లేక ఇంకొకరికి సీటిస్తుందా..? అన్న సందేహంతో ఉన్నవాళ్లు దావత్‌లకు ఇంకా పచ్చజెండా ఊపడం లేదు. సర్పంచ్ ఎంపీటీసో.. ఏదైతేమున్నది.. ముందైతే అందరినీ తనవైపు తిప్పుకుందాం.. అనుకునే ఆశావహులు మాత్రమే దావత్‌ల ఏర్పాట్లు చేసుకుంటున్నారు. 8న ఏం తేలుతుందో!రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేష న్లు ఖరారు చేసింది. షెడ్యూల్ కూడా ప్రకటించింది. ఎన్నికల నోటిఫికేషన్ను మాత్రం ఈనెల 9న ఇవ్వనున్నట్లు పేర్కొంది. ఇందుకు బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అంశం హైకోర్టులో పెండింగ్లో ఉండటం, దీనిపై ఈనెల 8న తీర్పు వెలువడనుండమే కారణం. తీర్పు ఎలాఉంటుందో.. ఏం వస్తుందో.. తెలియదు. బీసీ రిజర్వేషన్లకు తామంతా మద్దతిస్తున్నామని చెబుతున్న ప్రతిపక్షాలు రాజ్యాంగ విరుద్ధంగా రిజర్వేషన్ల ప్రక్రియ తేలకుండా ఎలా ఎన్నికలకు వెళ్తారు...? లాంటి ప్రశ్నలూ వేస్తున్నాయి. అవికూడా ఆశావహులను గందరగోళంలో పెడుతు న్నాయి. ఇవిఅడగడమా... ఆగుదమా...!?హైకోర్టు తీర్పు వచ్చే దాకా ఆగడమా.. లేక ఇప్పటి నుంచే తమ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయాలంటూ పార్టీలను అడగడ మా.. అనే అంశాన్నీ ఆశావహులు తేల్చుకోలేక పోతున్నారు. రిజర్వేషన్ అనుకూలంగా వచ్చిన చోట ఇప్పటికే ఈసారి తమకే ఛాన్స్ అంటూ చాలామంది ప్రచారం చేసుకుంటున్నారు. తమ బలగం పెంచుకునేందుకు, అన్నివర్గాల మద్దతు దక్కించుకు నేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఇందులో భాగంగానే రఘునాథపల్లి మండలంలో చాలాచోట్ల దావత్లకూ ప్లాన్ చేసి పెట్టుకున్నారు. కానీ.. ఎక్కడో ఒకచోట కోర్టు తీర్పు ఎలావస్తుందో.. ఇదే రిజర్వేషన్ ఉంటుందో, ఉండదో.. లేక ఎన్నికలే వాయిదా పడతాయేమో.. అన్న అనుమానాలు ఆశావహులను ఇబ్బంది పెడుతున్నాయి.దావత్ ఐతే ఇచ్చేద్దాం...జెడ్పీటీసీ, సర్పంచ్, ఎంపీటీసీ స్థానాల కోసం పోటీ పడాలనుకునే ఆశావహులకు రిజర్వేషన్ల ఖరారు నుంచే తమ మద్దతుదారుల ఒత్తిడి పెరుగుతోంది. అన్నా.. ఈసారి ఊళ్ల మనమే చూసుకోవాల్నె.. అంటూ మద్దతు దారులు వెంటపడుతున్న దాఖలాలు కనిపిస్తున్నాయి. ఇలాంటి సందర్భాల్లో రాక రాక.. ఎన్నికల రిజర్వేషన్ ప్రకటన అచ్చే.. ఇగ ఊళ్ల ఆగుతరా.. పెద్దరికానికన్నా దావతియ్యవడతది అంటూ చాలామంది నేతలు, నాయకులు, ఆశావహులు దావత్‌కు సిద్ధమవుతున్నారు.

## జిల్లాకమిటీకి దరఖాస్తు సమర్పించిన కాంగ్రెస్‌నాయకులు

*జనగామ టౌన్, అక్టోబరు 5 ప్రభాతవార్త :*

జనగామ మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వివిధ స్థానాల్లో పోటీ కోసం జిల్లా కమిటీకి దరఖాస్తులు సమర్పించారు. వారు ఆదేశిస్తే స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి అభివృద్ధికి పట్టం కడతామని, గెలుపే లక్ష్యంగా పోటీ చేసి కార్యకర్తల మద్దతు, ప్రజల దీవెనలతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. పెంబర్తి గ్రామ ఎంపీటీసీ స్థానానికి దరఖాస్తులు సమర్పించిన వారిలో జిల్లా నాయకులు గోదల వంశీధర్ రెడ్డి, వారి సతీమణి రమాదేవి, అలాగే రేపాల కోటేశ్వర రావు సతీమణి భార్గవి, సంకటి యాదగిరి జనగామ జడ్పీటీసీ స్థానానికి పోటీకి అవకాశం ఇవ్వాలని జిల్లా కమిటీకి దరఖాస్తులు సమర్పించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బంద్రు సిద్దులు, జిల్లా ప్రధాన కార్యదర్శి గొలుసుల దుర్గేష్, అంబాల పెద్ద సంపత్, చిన్న సంపత్, బండ ప్రభాకర్, ఆత్మకూరి స్వామి, సంకటి రామ్ చంద్రం, బస్వరాజు మల్లేష్, దొమ్మాట నరేష్, డి.రామ్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*తరిగొప్పుల, అక్టోబరు 5 ప్రభాతవార్త :*

తరిగొప్పుల మండలంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలుర పాఠశాలలో 2003-04 పదవ తరగతికి చెందిన విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వవిద్యార్థులు 22సంవత్సరాల తర్వాత కలుసుకొని క్రితం చదువుకున్న స్మృతులను నెమరు వేసుకున్నారు. ఆనాటి గురువులను సాధారంగా వేదికపైకి ఆహ్వానించి పూజించారు. అనంతరం ఉపాధ్యాయులను పూలదండలతో, శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను ఒకరికొకరు అందజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, శ్రీనివాస్, వెంకయ్య, అఫ్జల్, గ్రేస్ అమ్మ, సబితా, మమత, అరుణ శ్రీ, వినోలియా, కల్పన, ఆంజనేయ చారి, బిక్షపతి, వేణుగోపాల్, సత్యనారాయణ, పూర్వ విద్యార్థులు సంపత్, రాజు, ప్రశాంత్, మహేందర్, తిరుపతి, సతీష్, కుమార్, రమేష్, వేణు, కార్తీక్, రాజు, రవి, శ్రీనివాస్, మధుకర్, ప్రశాంత్, భవాని, మమత, స్వాతి, స్వప్న, రమ్య, అనిత, సునిత,రమా, రేణుక తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షులుగా రామకృష్ణ

*వీణవంక, ప్రభాత వార్త:*

హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రణవ్ బాబు సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ సేవాదళ్ హుజురాబాద్ నియోజకవర్గం కార్యవర్గాలను నియమించినట్లు కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు పత్తి మధుబాబు, హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు నరేడ్ల వినోద్ రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వీణవంక కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల



అధ్యక్షులుగా ఆవాల రామకృష్ణ నియమితులయ్యారు. కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దల జితేందర్ ఉత్తర్వుల మేరకు వారి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. అనంతరం అధ్యక్షులు ఆవాల రామకృష్ణ ప్రణవ్ బాబు, జిల్లా అధ్యక్షులు పత్తి మధుబాబు లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

జనగామ వార్త



## బక్కారెడ్డి అంత్యక్రియల్లో పాడే మోసిన ఎమ్మెల్యే పాడి

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

అనారోగ్యానికి గురై కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మాజీ జడ్పీటిసి సభ్యులు పడిదం బక్కారెడ్డి (78) శనివారం మృతి చెందగా అంత్యక్రియలు ఆయన స్వగ్రామం హుజురాబాద్ మండలం కందుగుల గ్రామంలో ఆదివారం జరిగాయి. ఈ సందర్భంగా హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి బక్కారెడ్డి పాడేమోసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఆయన మృతదేహానికి ఆదివారం మాజీ రాజ్యసభ సభ్యులు



కెప్టెన్ వి. లక్ష్మి కాంతారావు, మాజీ ఎంపిపి వి. సరోజినీ దేవి, హుజురాబాద్ నియోజకవర్గం వి. ప్రణవ్ బాబు, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, మండల అధ్యక్షులు డాక్టర్ ఐలయ్య, నీటి సంఘం మాజీ అధ్యక్షులు చొల్లేటి కిషన్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు ఎడవెల్లి కొండల్ రెడ్డి, మాజీ జడ్పీటిసి సభ్యురాలు కంకణాల విజయ రెడ్డి, న్యాయవాది భగవాన్ రెడ్డి, ఇరుమల్ల సురేందర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, బెల్లి రాజయ్య, విజయేందర్ రెడ్డి, నూరుల్లా, ఉప్పు శ్రీనివాస్ పటేల్, వీరసేనా రెడ్డి, రాముల కుమార్, తూర్పాటి రాజు, పోరెడ్డి కిషన్ రెడ్డి, జనార్దన్ రెడ్డి లతో పాటు వివిధ పార్టీల నాయకులు, కుటుంబ సభ్యులు ఆయన మృతదేహం వద్ద పుష్పగుచ్చాలు ఉంచి నివాళులు అర్పించారు. భార్య ప్రభావతి రెడ్డి, ఆయన కుమారుల, కుమార్తెలతో ఆయనతో తమకు గల అనుబంధాన్ని పలువురు గుర్తు చేసుకున్నారు. అంతిమ యాత్ర గ్రామ వీధుల గుండా వెళ్తున్నప్పుడు గ్రామ ప్రజలు ఆయనకు కన్నీటి వీడ్కోలు పలికారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు కార్యకర్తలు సైనికుని వలే పని చేయాలి

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం**

*వేములవాడ, ప్రభాతవార్త:*

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు కార్యకర్తలు సైనికుని వలే పని చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వేములవాడలో ఎస్ఆర్ఆర్ గ్రాండ్‌లో వేములవాడ అర్బన్, రూరల్ మండలాల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ఎన్నికల్లో అనుసరించాల్సి న వ్యూహాలు, పలు సూచనలను దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి బడుగు, బలహీన వర్గాలకు ఎన్నికల్లో పెద్దపీట వేసేలా బిసి రిజర్వేషన్లు కల్పించారని, తద్వారా అనేక మంది బలహీన వర్గాలకు చెందిన వారికి అవకాశాలు వస్తున్నాయన్నారు. రాష్టంలో గల 30 సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీలు ఎదురు చూసిన వర్గీకరణ అమలు చేశారని తెలిపారు. కష్టపడ్డ ప్రతి ఒక్కరికి తప్పకుండా న్యాయం చేస్తామని అన్నారు. కార్యకర్తలు నాయకులు చెప్పే సూచనలు, సలహాలు స్వీకరిస్తూ ముందుకు పోతామన్నారు. ఈ ఎన్నికల్లో అవకాశం రాని వారు ప్రస్తుతం అవకాశం వచ్చిన అభ్యర్థుల గెలుపునకు దోహదం చేయాలన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న రాద్ధాంతం, వారు దిగజారి మాట్లాడే మాటలు పట్టించుకోకుండా ముందుకు పోవాలన్నారు. పార్టీ కోసం కష్ట పడి పని చేసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని తెలిపారు.

# ప్రజా సమస్యలపై జర్నలిస్టులు చైతన్యం చేయాలి

**-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్**

నర్సంపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త

ప్రజా సమస్యలపై జర్నలిస్టులు ప్రజలను చైతన్యం చేయాలని, వ్యవస్థలోని లోపాలను ఎత్తి చూపాలనితెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫోరమ్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ అన్నారు. ఆదివారం నర్సంపేట పట్టణంలోని కేఎస్ఆర్ స్కూల్ లో టీడబ్ల్యూజేఎఫ్ నర్సంపేట నియోజకవర్గ స్థాయి సమావేశం ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కిషన్, కొమ్ము రాజు ల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు జరుగకుండా రక్షణ కల్పించేందుకు గతంలో అటాక్స్ కమిటీ ఉండేదన్నారు. పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం అటాక్స్ కమిటీ లేదని ఆవేదనవ్యక్తం చేశారు. జర్నలిస్టులు నియమ నిబంధనల మేరకు పని చేయాలని, ఏదైనా విషయం సోషల్ మీడియాలో వేగంగా ప్రచారం అవకాశం ఉన్నందున నిర్ధారించుకున్నకే వార్తలు రాయాలన్నారు. సమాజంలోని సమస్యలను అధ్యయనం చేసి వార్తలు రాయాలని సూచించారు. జర్నలిస్టులు నైతిక నియమాలు, సూత్రాలనుపాటించాలని, సమాజంలో హుందాతనంగా ఉండాలని చెప్పారు. టీ డబ్ల్యూ జే ఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులను వృత్తి పరంగా తీర్చిదిద్దే కార్యక్రమాలను నిర్వహించాలని, సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. నిరుపేద విద్యార్థులు చదువు కు దూరమవుతున్నారని, వారికి సహకరించేలా కృషి చేయాలని పేర్కొన్నారు. 10ఏండ్లలో కెసిఆర్ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని విమర్శించారు. ఒక్క సొసైటీ కి కుడా స్థలం ఇవ్వలేదని ఆరోపించారు. జర్నలిస్టుల కోసం ప్రభుత్వం ప్రత్యేక పాలసిని తీసుకురావాలని, గతంలో మంత్రులు, ప్రజాప్రతినిధులతో జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాలు ఇచ్చారని చెప్పారు. జర్నలిస్టుల ఆర్థిక స్థితిగతులపై అధ్యయనం చేసి ప్రత్యేక పాలసి తీసుకురావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అక్రిడేషన్ కార్డుల మంజూరులో ప్రభుత్వం జాప్యం చేస్తోందని, మళ్లీ డిసెంబర్ వరకు గడువు పొడగించిందన్నారు. టీ డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మచ్చిక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జర్నలిస్టుల కుటుంబసభ్యులకు విద్య, వైద్యం లో ప్రభుత్వం తోడ్పాటునందించాలని కోరారు. టీ డబ్ల్యూ జే ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పొడేటి అశోక్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, జర్నలిస్టులకు నివేషణ స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. టీ డబ్ల్యూ జే ఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఇటీవల వరంగల్ లో జరిగిన టీ డబ్ల్యూ జే ఎఫ్ మహాసభల్లో ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని సన్మానించారు. అనంతరం నర్సంపేట నియోజకవర్గ అడ్ హక్ కమిటీ ని ఎన్నుకున్నారు. కన్వీనర్ గా కుంటమల్ల అరవింద్, కో కన్వీనర్లుగా వల్లాజీ సురేష్, కల్లెపు ప్రణీత్, బాధావత్ రవి, భూక్య వెంకట్, దోనాల రమేష్, ఇంగోలి అశోక్ రావు, ఈదుల కృష్ణ, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమం లో టీ డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా నాయకులు జినుకల రజినికుమార్, కొండపర్తి చంద్రమోహన్, కల్లెపు వెంకటేశ్వర్లు, వివిధ మండలాల రిపోర్టర్ లు తదితరులు పాల్గొన్నారు.




# తులం బంగారం కోసం నాయకులను నిలదీయాలి

నర్సంపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త



ఆడబిడ్డల పెళ్లిళ్లకు బాకీ ఉన్న తులం బంగారం కోసం కాంగ్రెస్ నాయకులను ఈ ఎన్నికల్లో నిలదీయాలని మండల ఎన్నికల పరిశీలకులు నామాల సత్యనారాయణ అన్నారు. నర్సంపేట రూరల్ మండంలోని పాత ముగ్దుంపూరం, చిన్న గురిజాల గ్రామలలో ఆదివారం బిఆర్ఎస్ గ్రామ పార్టి సమావేశం గ్రామ అధ్యక్షులు భశీర్, పురాణి రవీందర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెసు పార్టీ ఎన్నికల్లో ఆడబిడ్డల పెళ్ళిళ్ళకు తులం బంగారం ఇస్తానని తప్పుడు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అధికారం లోకి వచ్చిన తరువాత బంగారం ఇవ్వకుండా మోసం చేస్తుంది అని పెళ్ళిళ్ళు జరిగిన ఆడబిడ్డలు తులం బంగారం కోసం కాంగ్రెస్ పార్టి నాయకులను స్థానిక ఎన్నికలల్లో నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెసు పార్టీ ప్రజలకు బాకి పడ్డ హామీలను బాకి కార్డు ద్వార ప్రచారం చేసి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించడం కోసం కార్యకర్తలు అందరూ కలిసి కృషీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల కమిటీ సభ్యులు కోడారీ రవి, మోటురీ రవి, బండారి రమేష్, తుత్తురు రమేష్, గురిజాల గ్రామ పార్టి అధ్యక్షుడు చిన్న పెల్లి నర్సింగం, కత్తుల కుమారస్వామి, మాజీ ఎంపిటీసీ గడ్డం కొమురయ్య, తుత్తురు సాంబయ్య, బండారి మల్లయ్య, శీలం రవి, పత్రీ కుమారస్వామి, కత్తుల వెంకటేశ్వర్లు, మర్ద నవీన్, శిలం కట్టయ్య, దూడల ప్రకాశ్, దగ్గుల లింగయ్య, బండారి అశోక్, తుత్తురు కట్టయ్య, యశోద నరసింగం, తుత్తురు కుమారస్వామి, పోలేపల్లి రమేష్, తుత్తురు రాములు, మంచిక రమేష్, మిట్టపెల్లి రాజు, దొనికల చంద్రమోళి, చెవ్వ రాజు, పత్రీ పవన్ కళ్యాణ్, తుత్తురు జై పాల్, చెరిపెల్లి రాజు, ననబోయినా కుమారస్వామి, జన రమేష్, పురాని ఎల్లయ్య, సుంకరి శ్రీధర్, తుత్తురు దేవేందర్, నాంపల్లి సమ్మయ్య, ననబోయిన నర్సింహులు, నాంపల్లి వీరయ్య, గాలి ఎల్లయ్య, మైదం బాబు, పురాని నర్సయ్య, సుంకరి సారయ్య, కర్జల కుమారస్వామి, సుంకరి నరసయ్య, గాలి విజ్ఞేష్, కొయ్యల భాస్కర్, ఇంజాపెల్లి సాంబయ్య, ఎస్కె వలీ, పురాణీ నర్సయ్య, ఎస్కె యాకూబ్, మంద బాలయ్య, ఎస్కేఅక్బర్, తుత్తురు స్వామితదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

నల్లబెల్లి, అక్టోబర్ 5, ప్రభాతవార్త

ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా నల్లబెల్లి శాఖ ఆధ్వర్యంలో నేడు నిర్వహించే విజయదశమి ఉత్సవం, పథ సంచలన్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో స్వయం సేవక్‌లు పాల్గొని విజయవంతం చేయాలని నల్లబెల్లి ఖండ సంపర్క ప్రముఖ్ మార్తా మార్కండేయ కోరారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ దేశమే దైవంగా, సేవే శ్వాసగా, ధర్మమే మార్గంగా భరతమాత సేవ, భారతీయ సంస్కృతి పరిరక్షణకై సాగుతున్న ఆర్ఎస్ఎస్ శతాబ్దగాథ భవిష్యత్ తరాలకు స్ఫూర్తి, సమస్త మానవాళికి మార్గదర్శిని అన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ తన శతాబ్ది ఉత్సవాలు దేశ వ్యాప్తంగా ఈ విజయ దశమి నుండి ప్రారంభించిందని, ఆర్ఎస్ఎస్ 1925 విజయదశమి రోజున నాగ్ పూర్ లో అలా కొద్దిమంది స్వయం సేవకులలో డా. కేశరావు బలరామ్ హెడ్గేవార్ ద్వారా ప్రారంభించబడి, కోట్లాది మంది స్వయం సేవకుల ద్వారా దేశంలోనే అతిపెద్ద ఎన్జీవో (నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్)గా గుర్తింపు పొంది తన ఈ 100 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో మూడు సార్లు నిషేదం విధింపబడిన, ఎంతో మంది దేశ భక్తులను తయారు చేసి ఈ భారత మాత సేవలో నిమగ్నమైందని అన్నారు. ఈ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించే కార్యక్రమాన్ని మండల స్వయం సేవక్‌లు, హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని విజవంతం చేయాలని కోరారు.



# నర్సంపేట వార్త

## ఘనంగా దుర్గామాత నిమజ్జనోత్సవం

నర్సంపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త



పట్టణంలోని ఎన్‌జీవోఎస్ కాలనీలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం నర్సంపేట విశ్వబ్రాహ్మణ సేవా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి నిమజ్జనోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. నిర్వహణ అధ్యక్షులు కురిమిళ్ళ సుదర్శన చారి ఆధ్వర్యంలో శ్రీ కనకదుర్గమాత దేవీ నవరాత్రులు జరుపగా విగ్రహ దాతగా దేవుడు రాజేంద్ర చారి వసంత దంపతులు అమ్మవారికి మొక్కు బడి సమర్పించగా సిద్ధోజు లక్ష్మణ చారి, గోగోజు వెంకటేశ్వర్లు, పబ్బోజు సత్యనారాయణ, మొగులోజు కోటిలింగాచారి, జగదీశ్వర చారి, బ్రహ్మాచారి, దూపఫటి మల్లయ్య, దొడ్డ రమేష్, గుంటి సంజీవ, రాగి నరేష్ తదితర ఆలయం అర్చకులు కాలనీ భక్తులుపాల్గొనగా మహిళలు బోనాలు కోలాటలతో ముత్యాలు చేస్తుండగా అమ్మవారి విగ్రహాన్ని ట్రాక్టర్ పై అలంకరించగా కాలనీ మహిళలు మంగళహారతులతో ప్రతి ఇంటి ముందు గుమ్మడికాయలు పసుపు కుంకుమ పుష్పాలు టెంకాయలు నైవేద్యం స్వాగతం పలుకుతూ సమర్పించగా నిమజ్జనానికై ఏర్పాటు శోభయాత్ర లో అమ్మవారి దీక్ష మాలాదర స్వాములు అర్చకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చెన్నారావుపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

చెన్నారావుపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త



మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటీని ఆదివారం సభ్యులు ఏర్పాటు చేసుకున్నారు. మండలంలో వివిధ పత్రికల్లో పని చేస్తున్న ప్రభుత్వ గుర్తింపు అక్రిడీటేషన్ కార్డు పొందిన విలేకరులందరూ కలిసి కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొనగాల రమేష్‌గౌడ్(ఆంధ్రజ్యోతి), ప్రధాన కార్యదర్శిగా కాసుల రామ్మోహనచారీ(నమస్తే తెలంగాణ), కార్యవర్గ సభ్యులుగా పడిదం శోభన్(వార్త), మహ్మద్ అబ్దుల్ వహీద్(జనం సాక్షి ), గుగులోతు నర్సింహా(ప్రజాపక్షం), సుమన్, పాలడుగుల దేవరాజు(మన తెలంగాణ), కుండే కర్ణాకర్(మనం), ముత్యం రాజు(ఆంధ్రప్రభ), శంకెసి రంజిత్(విజన్ ఆంధ్ర)లు ఉన్నారు.

## అంత్యక్రియలకు తరలిన మండల కాంగ్రెస్ శ్రేణులు

చెన్నారావుపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి అంత్యక్రియల కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు ఎమ్మెల్యే మాధవరెడ్డి తల్లి కాంతమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆమె అంత్యక్రియలు హనుమకొండలో ఆదివారం నిర్వహించారు. విషయం తెలవగానే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిద్ధన రమేష్ తో పాటు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అలాగే స్వగ్రామం అమీనాబాద్ వాసులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు మృతదేహంపై పూలమాలవేసి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.



# బాకీ కార్డులను అందజేసిన బిఆర్ఎస్ నాయకులు

భూపాలపల్లిరూరల్, అక్టోబర్05, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు గత శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో పూర్తిగా విఫలం అయిందని ఆరోపిస్తూ మండలంలోని గోర్లవీడు గ్రామంలో బాకీ కార్డులను ఆ పార్టీకి చెందిన నాయకులు ఆదివారం ప్రజలకు పంచటం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఆరు



గ్యారంటీలు, 13 హామీలను అమలు చేయకపోవటం వలన ప్రజలకు ఎంత బాకీ పడ్డారో వివరిస్తూ బాకీ కార్డులను పంచారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు మండల రవీందర్‌రెడ్డి, మాజీ పీఏసిఎస్ ఛైర్మన్ మండల విద్యాసాగర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బొనగాని రమేష్, పీఏసిఎస్ డైరెక్టర్ కొటం లక్ష్మయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు బండి శ్రీనివాస్, నాయకులు నలిమెల తిరుపతి, లక్కాకుల రాజయ్య, హత్కారి రాజు, ఎడ్ల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కోనంపేట గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నిక

మహాముత్తారం, అక్టోబర్ 5, ప్రభాతవార్త



కోణంపేట గ్రామ అభివృద్దే ధ్యేయంగా గ్రామ అభివృద్ధి కమిటీని ఎన్నుకున్నట్లు ఆదివారం ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా చిదం స్వరూప రమేష్. కోరండ్ల కిరణ్ రెడ్డి, చిదం సుధాకర్, గ్రామ అధ్యక్షులుగా చిదం వెంకటేష్ , ఇష్టం మురళీకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా చిదం పైడి, సలహాదారులుగా మడప సమ్మయ్య, చిదం సమ్మయ్య, తడండ్ల కృష్ణమూర్తి, జాయింట్ సెక్రెటరీగా చాప రాజు, చిదం సత్యం, ఫైనాన్స్ సెక్రటరీగా చిదం అశోక్‌ను‌ఎన్నుకున్నట్లుగా కోనంపేట గ్రామ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు చిదం రమేష్ స్వరూపలు తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ..గ్రామంలో ఉన్న సమస్యలను కమిటీ ద్వారా చర్చించుకుని గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, గ్రామంలో అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావాలని, ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధికి నడుంబిగించాలని, యువకులు, మేధావులు గ్రామ అభివృద్ధి పథంలో ముందుండాలని కోరారు.

## బలీమ్ కుటుంబానికి బాల్యమిత్రుల భరోసా

### కుటుంబానికి తోడుగా ఉంటామని హామీ

మహాదేవపూర్, అక్టోబర్ 5, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలోని హరిత హోటల్ లో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలతో చికిత్స పొందుతూ మృతి చెందిన సయ్యద్ బలీమ్ కుటుంబానికి 2008, 2009 బ్యాచ్ కి చెందిన 10వ తరగతి బాల్యమిత్రులు రేవెల్లి నాగరాజు, సయ్యద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో వారి స్నేహితులు నాగుల సంతోష్, కంకణాల నాగరాజు, శ్రీనాథ్, కావేరి శేఖర్, అనిల్ ల సహకారంతో బలీమ్ కుటుంబ సభ్యులకు రూ.8000/ ఆర్థిక సహాయం వారి తండ్రి వజీర్ కు అందజేశారు. బలీమ్ జ్ఞాపకాలను స్మరించుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు. వారి కుటుంబానికి ఎలాంటి ఆపద, అనారోగ్య సమస్యలు ఎదురైన బలిమ్ బాల్య స్నేహితులుగా వారికి అండగా మేము ఎప్పుడు తోడుగా నిలుస్తామని తెలిపారు.



## విద్యుత్ షాక్ కు గురై గేదె మృతి

కాటారం, అక్టోబర్ 5, ప్రభాతవార్త



కాటారం మండలంలోని ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన నాగుల రాజయ్య అనే రైతుకి చెందిన గేదె విద్యుత్ షాక్ తగిలి మృతి చెందింది. మేత కోసం చుట్టు పక్క పరిసర ప్రాంతానికి వెళ్లగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు రైతు తెలిపాడు. నిరుపేద అయిన తనకు గేదె ఇచ్చే పాలతో జీవనోపాధి పొందుతున్నానని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం తరపున నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని సదరు రైతు కోరుతున్నాడు.

## పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలి

నెక్కొండ, అక్టోబర్ 5, ప్రభాతవార్త



పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయదటనవ ట్రస్మా వరంగల్ జిల్లా అధ్యక్షులు చల్లా నాగార్జునరెడ్డి ఆదివారం ఒక ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. గత మూడు సంవత్సరాల నుండి వరంగల్ ఉమ్మడి జిల్లాలో 32 స్కూల్స్, 3500 మంది విద్యార్థులకు ఎలాంటి స్కాలర్షిప్ మంజూరు చేయకున్నా విద్యార్థినీ విద్యార్థుల విద్యకు ఆటంకం కలగకుండా అనేక రకాల అప్పులు చేస్తూ, బ్యాంకులలో బంగారం తాకట్టు పెట్టి భవన అద్దెలు కట్టుకుంటూ విద్య, వసతి,భోజనము, విద్యార్థిని విద్యార్థులకు అందించడం జరిగిందన్నారు. అంతేకాకుండా బట్టలు, పుస్తకాలు వివిధ స్టేషనరీ సంబంధించినటువంటి, సామాగ్రి అందించడం జరిగిందన్నారు. ఇంతవరకు అనేక ఆర్థిక ఇబ్బందులతో నడిపించడం జరుగుతుందన్నారు. ఈ స్కాలర్షిప్స్ మంజూరు కాకపోవడం వలన ఆర్థిక ఇబ్బందులని భరించలేక ఒకరిద్దరూ కరస్పాండెంట్లు ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని, భవన అద్దెలు చెల్లి చెల్లించకపోవడం వలన భవన యజమానులు పాఠశాలకు తాళాలు వేయటం, ఇలా కొన్ని పాఠశాలలు మూతపడ్డాయన్నారు.ఈ విషయంపై అనేకసార్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి, ఎస్సీ, ఎస్టీ మంత్రి అద్దూరి లక్ష్మణ్‌కి, అనేకసార్లు విన్నవించడం జరిగిందన్నారు. అంతేకాకుండా ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్, సోషల్ వెల్ఫేర్ కమిషనర్ ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లకు, డీటీడబ్ల్యూవో, డీఎస్‌డీవోలకు మా బాధలను విన్నవించుకోవడం జరిగిందన్నారు. అయినా కూడా మా సమస్యను ఇంతవరకు ఎవరు పట్టించుకోలేదన్నారు. అందువలన మేము బీఏఎస్ విద్యార్థులకు సౌకర్యం కల్పించేటువంటి ఆర్థిక స్తోమత మా యందు ఇక లేదు అని అధికారులకు బిఎస్ విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు లెటర్ ల ద్వారా వాట్సాప్ మెసేజ్ ల ద్వారా దసరా సెలవులకు ముందే తెలియజేయడం జరిగిందన్నారు. కావున 06102025 నుండి బీఎఎస్ విద్యార్థిని విద్యార్థులను పాఠశాలకు అనుమతించడం లేదన్నారు.

జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## విజేందర్ అకాల మరణం సిపిఐ కి తీరని లోటు

### సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్

భూపాలపల్లి, అక్టోబర్ 05, ప్రభాతవార్త



ఇటీవలే గుండెపోటుతో అకాల మరణం చెందిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మదిగాని విజయేందర్ అకాల మరణం సిపిఐ పార్టీ కి తీరని లోటని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ కొనియాడారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరు నగర్ వెయ్యి క్వార్టర్స్ లో మధు గాని విజేందర్ కుటుంబాన్ని సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పరామర్శించారు. ముందుగా విజేందర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విజేందర్ అకాల మరణం పార్టీకి తీరని లోటని, గణపురం మండల కార్యదర్శిగా జిల్లా సమితి సభ్యునిగా సింగరేణి కార్మిక నాయకునిగా పార్టీకి అనేక సేవలందించిన విజేందర్ మరణం తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన పోరాడే నాయకుడు విజేందర్ అకాల మరణం బాధాకరం అని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట నాయకులు ఎల్ శంకర్, నూకల చంద్రమౌళి తాళ్ల పోషం, నేరెళ్ల జోసఫ్, గణగల జోగేష్, ఎండి జాఫర్,పల్లె కృష్ణ , యాకుబ్ పాషా, ఎండి సాబీర్, గోనెల తిరుపతి, తదితరులు ఉన్నారు.

## గణేష్ వర్తక సంఘం అధ్యక్షుడిగా తిరుపతి

చిట్యాల, అక్టోబర్ 5 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని గణేష్ వర్తక సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుర్రపు తిరుపతి, గౌరవ అధ్యక్షుడిగా తాటిపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షు లుగా ఖ్యాతం రాజు, మైదం శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా చింతకింది శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా వీణవంక శ్రీదేవి, కోశాధికారిగా చిలగాని నాగరాజు, ఆడిట్ సభ్యులుగా శృంగారపు రంగాచారి, సామల రమేష్, కార్యవర్గ సభ్యులుగా వల్లాల ప్రవీణ్, పట్టెం రాజు, కుమ్మరి నరేష్, ఉయ్యాల రమేష్, చిలుముల రాజేందర్, ముఖ్య సలహాదారులుగా కొక్కుల రాములు, పాండ్రాల వీరస్వామి, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు తిరుపతి మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం, సభ్యుల శ్రేయస్సు కోసం కృషి చేస్తానని తెలిపారు.

## పిల్లల ఆసుపత్రిని ప్రారంభించిన ఎంఎల్ఎ

భూపాలపల్లి, అక్టోబర్05, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోని మంజూర్‌నగర్‌లో స్టార్ పిల్లల ఆసుపత్రిని ఆదివారం స్థానిక ఎంఎల్ఎ గండ్ర సత్య నారాయణ రావు ప్రారంభించారు. ఈసందర్భంగా పూజ కార్యక్రమాల్లో పాల్గొని ఆసుపత్రిని ప్రారంభించటం జరిగింది. ఈకార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్పం కిషన్, పిప్పాల రాజేందర్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి సైతం హాజరై ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట నాయకులు కటకం జనార్దన్, సెగ్గెం సిద్ధూ, మాజీ కౌన్సిలర్ బద్ది సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రజావ్యతిరేక విధానాలు తిప్పి కొట్టాలి

**మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 5, ప్రభాతవార్త:**



భారతదేశంలో ప్రధాని మోడీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య పిలుపునిచ్చారు. ఆదివారం సీతారాంనాయక్ అధ్యక్షతన గుడిసెవాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటేనే ప్రశ్నించగలమని అన్నారు. కేంద్రం నాణెం విడుదల రాజ్యాంగానికి తీవ్ర అవమానమని అన్నారు. స్వాతంత్ర పోరాటానికి దూరంగా ఉన్న ఆర్ఎస్ఎస్ సంస్థను చట్టబద్ధం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దేశానికి స్వాతంత్రం తెచ్చిపెట్టిన అలాంటి మహనీయుని జయంతి ముందు రోజున ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం, వాటికి కేంద్రం మద్ధతు ఇవ్వడం మితవాద పోరాట హిందూ జాతీయవాదం వల్ల ప్రమాదాలు సంభవిస్తాయని ఆయన అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామిలను అమలు చేయాలని, ఇండ్లు లేని వారికి ఇంటి పట్టాలతో పాటు ఇందిరమ్మ ఇళ్లు కట్టించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుడిసెవాసులు పాల్గొన్నారు.

## అన్ని స్థానాల్లో అభ్యర్థులు పోటీకి సిద్దంగా ఉండాలి

**-మాజీ ఎంపి సీతారాంనాయక్**

**మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 5, ప్రభాతవార్త:**




రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో బిజెపి పార్టీ కార్యకర్తలు పోటీకి సిద్ధంగా ఉండాలని మాజీ ఎంపి అజ్మీర సీతారాంనాయక్ అన్నారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాయలంలో ఏర్పాటు చేసిన స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలోని అన్ని ఎంపిటిసి, జెడ్పిటిసి స్థానాలకు పోటీ చేసేందుకు అభ్యర్థులు ధరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు బిజెపి పార్టీ సంక్షేమ పతకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ గెలుపుకు కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, యాప సీతయ్య, స్టేట్ కౌన్సిల్ సభ్యులు శ్యామ్ సుందర్ శర్మ, మహేష్, అశోక్, వెంకన్న, మధన్, దేవిక, ధర్మారెడ్డి, నర్సింహారెడ్డి, ఇందు భారతి, పద్మా, రాంబాబు, ఆయా మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ముగిసే వరకు ప్రజావాణి రద్దు

**మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 5, ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో భాగంగా జిల్లాలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించబడడం లేదని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విషయాన్ని గమనించి జిల్లా ప్రజలు ఎన్నికల కోడ్ ముగిసే వరకు ప్రజావాణి ధరఖాస్తులతో కలెక్టరేట్‌కు రావోద్దని సూచించారు.

## బిజినెస్‌లో మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

**-టౌన్ సీఐ మహేందర్‌రెడ్డి**

**మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 5, ప్రభాతవార్త:**



బిజినెస్‌లో పెట్టుబడి పెట్టించి మోసం చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసి వ్యక్తిని ఆదివారం రిమాండ్‌కు తరలించి నట్లు మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలో ఒక బాధితురాలికి మాయమాటలు చెప్పి తన బిజినెస్‌లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మించి ఆ యువతి చేత రూ.6లక్షలు పెట్టుబడి పెట్టించి మోసం చేసిన బత్తుల రవికిరణ్ అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఇలాంటి చైన్ మార్కెటింగ్ వ్యాపారాలతో అధిక డబ్బులు వస్తాయని మాయమాటలు చెప్పే వారిని నమ్మవద్దని టౌన్ సిఐ మహేందర్‌రెడ్డి కోరారు.

## పుష్కర గంగాజలంతో తిరుమంజనం

**గార్ల, అక్టోబర్ 5, ప్రభాతవార్త:**



మండలకేంద్రంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో వెంకటేశ్వర స్వామికి వేద పండితులు వేద మంత్రోత్సరణాలు, సన్నాయి మేళ తాలాలు నడుమ పుష్కర గంగాజలం తీర్థంతో కన్నుల పండుగగా తిరుమంజన నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి వేట మార్గాన వచ్చి మండల పరిధిలోని మర్రిగూడెం గ్రామ సమీపాన కోరుకున్న భక్తులకు కొంగు బంగారంగా వెలసిన వేట వెంకటేశ్వర స్వామి బ్రహోత్మవాల్లో భాగంగా ఆనవాయితీగా మొదటి రోజు ఆదివారం ఉదయం 7గంటలకు వేద పండితులు ప్రముఖులు భక్తులు స్థానిక పాకాల యేటికి చేరుకున్నారు. బిందెల్లో గంగాజలంతో ఆలయానికి చేరుకున్నారు. ఉదయం 8గంటలకు పుష్కర గంగాజలం తీర్ధంతో స్వామివారికి అభిషేకం నిర్వహించారు. పట్టు వస్త్రాలు సమర్పించి పూలమాలతో వైభవంగా అలంకరించి పెళ్లి కుమారునిగా ముస్తాబు చేశారు. కళ్యాణ మండపంలో 7న భూదేవి, శ్రీదేవి కన్నుల పండుగగా నిర్వహించనున్న తిరుకళ్యాణ మహోత్సవానికి సోమవారం సాయంత్రం ఆలయం నుండి ప్రత్యేక రథంలో గోదాదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులు బయలుదేరనున్నారు. ఈ కార్యక్రమంలో అచ్యుతాచార్యులు, నందికిషోరా చార్యులు, సందీప్ స్వామి, మాలోతు రాములునాయక్ పాల్గొన్నారు.

## ఘనంగా కాకా వెంకటస్వామి జయంతి వేడుకలు

**మల్హార్ రావు, అక్టోబర్ 05, ప్రభాతవార్త**



మండల కేంద్రం తాడిచెర్ల లో ఆదివారం స్వర్గీయ మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి( కాకా) 96వ జయంతి వేడుకల సందర్భంగా హనుమాన్ సెంటర్ లో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు. చేశారు అదేవిధంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కాకా ఎంతోమంది బడుగు బలహీన వర్గాల పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహానేత, ఎంతో మంది నిరుపేదలకు కుడు, గూడు ఆధారం లేని పేద ప్రజలందరికీ ఆ రోజుల్లోనే గుడిసెలు వేయించి నివాసం ఏర్పాటు చేసిన మహా ఘనత స్వర్గీయ మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామిదని పేదల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు, ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు బండి రణదీర్, కాకా అభిమానులు, సామాజిక కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ఏజెన్సీ ప్రాంతాల్లో బిసి,ఎస్సీలకు రిజర్వేషన్లు కల్పించాలి

**గార్ల, అక్టోబర్ 5, ప్రభాతవార్త:**



స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా షెడ్యూల్ ప్రాంతాల్లో బిసి, ఎస్సీలకు రిజర్వేషన్లు కల్పించాలని తెలంగాణ విద్యావంతుల వేధిక రాష్ట్ర ఉపాధ్యక్షులు జంపాల విశ్వ కోరారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో గత ఎన్నికల్లో ఎంపిటిసి, వార్డులకు బిసి, ఎస్సి వర్గాలకు రిజర్వేషన్లు కల్పించబడ్డాయని గుర్తుచేశారు. ప్రస్తుతం తెలంగాణలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి, ఎస్సీ వర్గాలను విస్మరించారన్నారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ చట్టం-2018ని అమలు చేస్తూ రాష్ట్రంలోని షెడ్యూల్డ్ ప్రాంతాల్లో బిసి, ఎస్సీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, ఈశ్వర్‌లింగం, నర్సింహరావు, రాధాకృష్ణ, బాబు, సూత్రపు రాజు, నర్సయ్య, శ్రీను, రాములు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలి

**గార్ల, అక్టోబర్ 5, ప్రభాతవార్త:**




రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఎం పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలువాల సత్యవతి కోరారు. ఆదివారం రాజారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, వీరస్వామి, గోవింద్, నాగమణి, సత్యం, బాబు, మౌలానా, రాము, శ్రీను, కొండయ్య, శ్రీను, రామయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## దొంతి కాంతమ్మకు నివాళులు

**బయ్యారం, అక్టోబర్ 5, ప్రభాతవార్త:**

నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి తల్లి దొంతి కాంతమ్మ శనివారం రాత్రి మరణించగా ఆదివారం హన్మకొండలోని వారి నివాసంలో కాంతమ్మ పార్థివదేహానికి బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట ఎస్.కె జాని, పోశం వెంకటేశ్వర్లు, మారగాని శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్, ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్ నివాళులు అర్పించి సంఘీభావం తెలిపారు.

## మండలంలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

*ఇనుగుర్తి అక్టోబర్ 5 ప్రభావతవార్త*

వ్యక్తి నిర్మాణం హిందూ సంఘటన కోసమే ఆర్ఎస్ఎస్ వంద సంవత్సరాలుగా ప్రయత్నిస్తుందని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మహబూబాబాద్ జిల్లా ప్రచారక్ తిర్లాపురం సందీప్ అన్నారు మండలంలోని చిన్న ముప్పారం గ్రామంలో ఆదివారం ఆర్ఎస్ఎస్ శతాబ్ది



ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1925 సెప్టెంబర్ 27 విజయదశమి రోజు మహారాష్ట్రలో డాక్టర్ కేశవ్ బలరాం హెడ్గేవార్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రారంభించి 100 సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నామని హిందుత్వ పరిరక్షణ అఖండ భారత నిర్మాణం వైపు ఆర్ఎస్ఎస్ కార్యక్రమాలు నిర్వహిస్తూ స్వయం సేవకులను తయారు చేస్తూ దేశభక్తులుగా నిర్మాణం చేస్తుందని అంతేకాకుండా ప్రజలకు సేవ చేస్తూ పేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు కృషి చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కాలేరు నేతాజీ, జిల్లా నాయకులు భోగ అనిల్,గుండ సునీల్, మండల ప్రధాన కార్యదర్శి కామినేని బాలరాజు,గోనె శ్రీనివాస్, రాజు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి...

*తొర్రూరు అక్టోబర్ 05 ప్రభాతవా*

స్థానిక సంస్థల ఎన్నికలకు ఏ ఆటంకం లేకుండా సజావుగా ఎన్నికలు జరిపి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సామాజికవేత్త, సాహితీవేత్త దొనికెన కుమారస్వామి డిమాండ్ చేశారు. తొర్రూరు డివిజన్



కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీలకు ఎనలేని మేలు చేసేది మేమేనని గొప్పలు చెప్పుకుంటున్నారని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం కోర్టు పరిశీలనలో ఉండగా తన ఇష్టారాజ్యంగా రిజర్వేషన్లను నిర్ణయించి ఎలక్షన్ కమీషన్ తో ఎన్నికల షెడ్యూలును ప్రభుత్వం విడుదల చేయించిందన్నారు. రిజర్వేషన్ల కేటాయింపుపై ఎవరూ కోర్టుకు వెళ్ళకపోయినా, ప్రభుత్వమే కేసులు వేయించి ఎన్నికలను ఆపే ప్రయత్నం చేస్తుందని అన్నారు రాష్ట్రంలో తీవ్రంగా నెలకొన్న ప్రభుత్వ వ్యతిరేకత కారణంగా ఫలితాలు తమకు ప్రతికూలంగా ఉంటే ప్రభుత్వ మనుగడకు ముప్పు కలగవచ్చని భావించి ఎన్నికలను నిర్వహించేందుకు ప్రభుత్వం భయపడుతున్నదని దొనికెన ఎద్దేవాచేశారు. ప్రభుత్వం సరియైన నిర్ణయం తీసుకొని వెంటనే ఎన్నికలు నిర్వహించి, స్థానిక సంస్థలను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

## యాదవ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వినోద్.

*తొర్రూరు అక్టోబర్ 06 ప్రభాతవా*

యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తొర్రూరు పట్టణానికి చెందిన బసన బోయిన వినోద్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాదులోని జహీరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఆ సంఘం



జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వినోద్ యాదవ్ మాట్లాడుతూ యాదవుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. తనకు ఈ పదవి అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన రాష్ట్ర,జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# స్థానికంలో నయా జోష్...!

### ముందుకొస్తున్న యువత రిజర్వేషన్ లదే డైలమా !

### పాత పద్ధతియా... కొత్త పద్ధతియా?

### అయోమయంలో ఆశావాహులు

*( పరకాల ప్రభాత వార్త )*

పల్లె ప్రాంత రాజకీయంలో నయా జోష్ రాజుకుంది. యువతి యువకులు రిజర్వేషన్ ల మేరకు ఎన్నికల బరిలో దిగడానికి సన్నద్ధులవుతున్నారు. ఇప్పటికే పరకాల ప్రాంత గ్రామాలలో యువత తన విజయ రంగం సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. దసరా,దీపావళి పండుగలు స్థానిక ఎన్నికలకు ఆసరాగా అభ్యర్థులు పావులు కదుపుతున్నారు. ఇప్పటికే దసరా పండుగ వేడుకల్లో విందులు చేసుకోవడం గమనార్హం. అలాగే రానున్న దీపావళి పండుగ కూడా అభ్యర్థుల పాలిట వరంగా మారనుంది. పండుగల పూట ఎన్నికల సందడి భలే హడావుడి అన్న చందంగా మారిందని గ్రామస్తులు చెబుతున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రధాన పార్టీలు ఈ స్థానిక ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా పరిగణలోకి తీసుకుంటున్నాయి. దీనినే ఆయా పార్టీలు జీవన్మరణ సమస్యగా భావిస్తున్నట్లు విషదమవుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఎంతో నిరీక్షణ తరువాత...గ్రామ పంచాయతీ, స్థానిక సంస్థల పాలకవర్గాల పదవీ కాలం రెండేళ్ల కిందటే ముగిసింది. చాలా కాలం నుంచి ఈ ఎన్నికల నోటిఫికేషన్ అభ్యర్థులు ఎదురుచూస్తున్నారు. ఎంతో నిరీక్షణ తరువాత ఎట్టకేలకు షెడ్యూల్ రిలీజ్ కావడంతో అభ్యర్థులంతా అలెర్ట్ అయ్యారు. ఎత్తులకు పైఎత్తులు వేసే విధంగా ఓటర్ దేవుళ్లను, బడా నాయకుల ఆశీర్వాదాలు ఎలా అందుకోవాలనే సమాలోచనలో ఆశావాహులు నిమగ్నమయ్యారు. ఒకపక్క దసరా, దీపావళి పండుగ హడావిడి మరోపక్క ఎన్నికల హడావిడితో గ్రామాల లో గత రెండు మూడు రోజులుగా ప్రత్యేక పరిస్థితులు కనిపిస్తున్నాయి. అయితే స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు కొందరిని నిరాశ పర్చగా.. మరి కొందరికి కొత్త ఆశలు రేకెత్తించాయి.ఆందోళనలో ఆశావహులు...యువత ఉత్సాహంగా ఎన్నికల్లో పోటీ చేస్తామని చెబుతుండడంతో అన్ని పార్టీలలో పెద్ద లీడర్లుగా కొనసాగుతున్న వారు, కొత్తగా పోటీ చేయాలనుకుంటున్న వారు ఆందోళనకు గురవుతున్నారు. సర్పంచ్‌లుగా,ఎంపీటీసీలుగా పోటీ చేసేందుకు అస్త్రాలను సిద్ధం చేసుకుటున్న వారికి ఈసారి ఎన్ని డబ్బులు ఖర్చు చేసినా పోటీ మాత్రం యువకులతో తీవ్రంగా ఉండనున్నట్లు మాత్రం స్పష్టమవుతోంది. యువకుల నుంచి పోటీ తప్పదని స్పష్టం కావడంతో రాజకీయాల్లో కొనసాగుతున్న ఆశావహులు గ్రామాల్లో విందు రాజకీయాలు, ఓదార్పు రాజకీయాలను మొదలుపెట్టారు. మొదలైన ప్రచారం...స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఆశావహులు అప్పుడే ప్రచారం ప్రారంభించారు. తమ సన్నిహితులు, నమ్మకస్తులను కలిసి ఎన్నికల్లో పోటీ చేయాలన్న ఆకాంక్షను వెలిబుచ్చుతున్నారు. తనకే మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు. మరోవైపు, గ్రామంలో సేవా కార్యక్రమాలు సైతం ప్రారంభించారు. ఎవరైనా చనిపోతే లేకపోతే అనారోగ్యంతో బాధ పడుతుంతే వాళ్ల ఇళ్లకు వెళ్లి పరామర్శించడం, ఆర్థికంగా ఎంతో కొంత సహాయం చేయడం చేస్తున్నారు. ఏ సమస్య వచ్చినా అక్కడ వాలిపోయి హడావుడి చేస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ రావడంతో పల్లెల్లో ఫ్లెక్సీల కోలాహలం కూడా పెరిగిపోయింది. ఎక్కడ చూసినా ఆశావాహుల ఫొటోలతో కూడిన ఫ్లెక్సీలు వెలిశాయి. బతుకమ్మ, దసరా, దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ వాడవాడలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. మొత్తంగా ఏదో విధంగా జనంలో ఉంటూ, వారి దృష్టిని ఆకర్షించే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు.

## ఎన్నికల్లో పోటీ చేసేందుకు దివ్యాంగులకు అవకాశం కల్పించండి

### టీడీజేపీసీ కన్వీనర్ పసుపులేటి వెంకట చలమయ్య వెల్లడి

*నేలకొండపల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త:*

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు దివ్యాంగులకు అవకాశం కల్పించాలని టీడీజేపీసీ కన్వీనర్ పసుపులేటి వెంకట చలమయ్య వివిధ రాజకీయ పార్టీల నాయకులను అభ్యర్థించారు. ఈ మేరకు ఆదివారం నేలకొండపల్లి నందు బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజేపి, టిడిపి పార్టీల మండల కమిటీ అధ్యక్షులు, ఆయా పార్టీల ముఖ్య నాయకులను ఆయన కలిసి వినతి పత్రం అందజేశారు. నాచేపల్లి గ్రామ సర్పంచ్ పదవికి టీడీజేపీసీ తరఫున అభ్యర్థిగా దివ్యాంగురాలు ధరావత్ సుజాతను ఎన్నికల బరిలో నిలిపే ఒదుకు రాజకీయ పార్టీలు సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా టీడీజేపీసీ కన్వీనర్ పసుపులేటి వెంకట చలమయ్య మాట్లాడుతూ దివ్యాంగులలో రాజకీయ చైతన్యం కల్పించేందుకే తాము స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గడిపూడి భాస్కరరావు, బాకీ రామకృష్ణ, దేగల వేణు, పగడాల నాగేశ్వరరావు, కోండ్రు గురవయ్య, ఇస్లావత్ రామారావు, రమణాచారి, నాగలక్ష్మి ్మ, చందరరావు, ఎడవల్లి శ్రీను, కారంగుల తిరుప తమ్మ, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## మోసానికి ప్రతిరూపం కాంగ్రెస్

### మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి

*పరకాల అక్టోబర్ 5 (ప్రభాత వార్త)*

మోసానికి ప్రతిరూపం కాంగ్రెస్ అని మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి ఒక ప్రకటనలో



విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి ఎప్పుడు విముక్తి లభిస్తుందోనని ప్రజలు ఎదురు చూస్తున్నారని, కాంగ్రెస్ మళ్లీ గెలిచే పరిస్థితి లేదని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలతో ప్రజలకు ఇప్పటివరకు ఎంత మొత్తం బాకీ ఉన్నదో, హామీల వైఫల్యంతో మహిళలకు రూ.2500 హామీ కింద ఒక్కొక్కరికి రూ.55 వేలు, వృద్ధులకు పెన్షన్ నెలకు రూ.4 వేల హామీ కింద ఒక్కొక్కరికి రూ.44 వేలు, వికలాంగులకు పెన్షన్ రూ.6 వేల హామీ కింద ఒక్కొక్కరికి రూ.44 వేలు, షాదీ ముబారక్, కల్యాణలక్షి ్మ కింద ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు, విద్యార్థినులకు స్కూటీ, విద్యా భరోసా కార్డ్ కింద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5 లక్షలు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడినట్లు బండి సారంగపాణి ఆరోపించారు

## భారతీయ జనతా పార్టీ తరుపున కేసముద్రం మండలం జేడ్పిటిసి అభ్యర్థిత్వానికి వాంకుడోత్ భూమిక దరఖాస్తు.....

*కేసముద్రం అక్టోబర్ 5 ప్రభాతవార్త ....*

కేసముద్రం మండలం ఎస్టి మహిళ రిజర్వేడ్ జేడ్పిటిసి స్థానానికి భారతీయ జనతా పార్టీ తరుపున అవకాశం ఇవ్వాలని కేసముద్రం మండలం, మర్రి తండా గ్రామపంచాయితీకి చెందిన ఉన్నత విద్యా వంతురాలు వాంకుడోత్ భూమిక నరేష్ ఆదివారం మానుకోట జిల్లా కార్యాలయంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు , మాజీ ఎంపి అజ్మీర సీతారం నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు, కేసముద్రం మండల స్థానిక సంస్థల ఎన్నికల ప్రభారి మేరెడ్డి సురేందర్ లకు దరఖాస్తు చేసుకున్నట్లు భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిదముగా కేసముద్రం మండల పరిధిలోని వివిధ ఎంపీటీసీ స్థానాలకు దాదపు పదిహేనుమందికి పైగా ఆశావహులు తమకు అవకాశం కల్పించాలని పెద్దఎత్తున కార్యకర్తలతో కలిసి వచ్చి పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారని ఆయన తెలియజేశారు. కేసముద్రం మండలంలోని జేడ్పిటిసి మరియు అత్యధిక ఎంపిటిసి స్థానాలను గెలిచి ఎంపిపి పీఠాన్ని కైవసం చూసుకుంటామనె ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పొదిల నరసింహ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి బోగోజు నాగేశ్వరచారి, గాంతి వెంకట్ రెడ్డి మల్యాల రాములు , వాంకుడోత్ నరేష్ , నూనావాత్ వెంకన్న, మంద యుగెంధర్ , భుక్య బాలాజీ ,భూక్య కోటి , సీతారం పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికలవేళ బిఆర్ఎస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ

## కుప్పలు కుప్పలు ఆస్తులు పెంచుకొని తెలంగాణను దోచుకున్న దొంగల పార్టీ బీ ఆర్ ఎస్ : మంత్రి సీత

*కొత్తగూడ అక్టోబర్ 05 ప్రభాత వార్త :*

దొంగ హామీలు ఇచ్చి ప్రజలను నిండా ముచింది బీ ఆర్ ఎస్ పార్టీ అని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మండలం పోలారం గ్రామంలో నిర్వహించిన కార్యకర్తల ముఖ్య సమావేశానికి విచ్చేసి కార్యకర్తలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ నోటిఫికేషన్ ఇచ్చి పేపర్లు లీకులు చేస్తూ కోట్లో కేసులు వేస్తూ నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్నది మీరే అని అన్నారు. జూటా కార్డులు మీ జూటా సంగతి మీ 10 ఏళ్ల జూట తెలుసుకొని మరి ప్రజలు మిమ్మల్ని కిందికి దించడం జరిగిందన్నారు. బాకీ కార్డు అంటే నువ్వు రాష్ట్రంలో అధికారంలోకి రాకముందు నా తల నడుకుంటా గాని ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాను అన్న మాటలు దళితులకే ముఖ్యమంత్రి చేస్తా ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తా ప్రతి ఒక్కరికి డబల్ బెడ్రూమ్ ఇస్తా కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య ఎస్సీ ఎస్టీలకు మూడెకరాలు భూ పంపిణీ రైతులకు యూరియా ఫ్రీగా ఇట్లా అనేక వాగ్దానాలు చేసి పదేళ్లల్లో ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి అప్పుల కుప్ప చేసి ఆస్తులు కుప్పలుగా పెంచుకొని వాటాలు పంచుకునే కాడ చీలికలచ్చి తన్నుకుంటున్న మీ ఆలోచన ప్రజలందరికీ తెలుసు అన్నారు. కాబట్టి ప్రజలను డైవర్ట్ చేయడం కోసం బాకీ కార్డు అంటున్నరు. ఇప్పటివరకు ఇచ్చినటువంటి అనేక వాగ్దానాలు కూడా రుణ మాఫీ చేయలేదు రాష్ట్రంలో మరి ఏ ఒక్క ఉపాధిని కూడా మీరు పెంచలేదన్నారు. కానీ ఈరోజు మహిళలకు ఉచిత బస్సు మరియు మహిళలకు వడ్డీ లేకుండా 27 వేల కోట్ల రుణాలు అదే విధంగా రైతన్నలకు సన్నబియానికి బోనస్ ఏకకాలంలో తొమ్మిది రోజులలో తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా 21 నెలల్లో 21 వేల కోట్ల రైతు రుణమాఫీ ఇందిరమ్మ ఇల్లులు ములుగు నియోజకవర్గంలో 5000 ఇచ్చినం ఇందిరమ్మ ఇల్లులు కరెంటు దీపాలు 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఈరోజు ప్రజలకు మా మీద నమ్మకం ఉంది మేము ప్రజల్లో పోతుంటే దొంగ మాటలు చెబుతున్నారు.సపాయి కార్మికుడి కొడుకు దళితుడు ఆయనకు ఎవరు లేరు కష్టపడి చదువుకున్నాడు ఉద్యోగం వచ్చింది, మల్లంపల్లి లో టైర్ పంచర్ షాప్ నడుపుకునే అతని కూతురు డీస్పీ అయితే వారందరు ఒక్కక్కరు మూడు కోట్లు ఇచ్చి ఉద్యోగం తెచ్చుకున్నారని కేటీఆర్ అంటున్నాడు అనగారిన వర్గాలకు ఉద్యోగాలు వస్తే దొర బిడ్డకు కండ్లు మండుతున్నాయా..అన్ని వర్గాలను అభివృద్ధి చేసే క్రమంలో మేము ముందుకెళ్తా ఉంటే అయ్యా మీరు ఎలక్షన్లలో మ్యానిఫెస్టోలో అడిగిన వాళ్ళు అందరికీ కచ్చితంగా ఆనాడు కూడా వాళ్ళు అభివృద్ధి చేయకున్నా ఈ రెండు మండలాలు ఆరోజు నేను ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్న కాబట్టి మరి ఆనాడు వాళ్లకి రాష్ట్రం నుంచి ఒక్క రూపాయి రాకున్నా మాకు ఈ రెండు మండలాల్లో ఎంపీపీలు జడ్పిటిసి గెలిపించారు. ఈరోజు వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తున్నాము, అలాగే గుంజేడు మండల సమైక్య కూడా బస్సును కేటాయించడం జరిగింది, కాబట్టి కచ్చితంగా నేను ప్రతిపక్షం ఉన్నప్పుడే నాకు ఇక్కడ అత్యధికంగా ఈ రెండు మండలాలనుంచి ఎమ్మెల్యే అప్పుడు కూడా మెజార్టీ ఇచ్చరు తర్వాత జరిగిన లోకల్ పాడే ఎన్నికలలో కూడా ఈ రెండు మండలాల్లో కచ్చితంగా అన్ని సర్పంచ్ లు ఎంపిటీసీలు, జడ్పీటీసీ లు గెలుస్తామని ఈసారి కూడా రాష్ట్రంలో అన్ని జడ్పీ చైర్మన్లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని.. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి పల్లెలు బాగుపడాలంటే కాంగ్రెస్ పార్టీతోనే మంత్రి సీతక్క గారితోనే సాధ్యమవుతుందని భావించి కొత్తగూడెం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మంత్రి సీతక్క గారి సారథ్యంలో భారీగా చేరికయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు గ్రామ అధ్యక్షులు అందరూ పాల్గొన్నారు.



# పరకాల వీధుల్లో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

*పరకాల అక్టోబర్ 5 (ప్రభాత వార్త)*

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శత వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పరకాలలో భారీ ర్యాలీ జరిగింది. శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల ప్రాంగణం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో దాదాపు 300 మంది సంఘ్ సభ్యులు పాల్గొన్నారు. పురపాలక పరిధిలోని ప్రధాన వీధుల గుండా క్రమశిక్షణతో ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పరకాల ఖండ సంఘచాలక్, కార్యవాహలు సాదు సర్వేశం,కొడకండ్ల శ్రీకాంత్ మాట్లాడుతూ 100 సంవత్సరాల కింద ప్రారంభించిన ఆర్ఎస్ఎస్ దేశవ్యాప్తంగా వ్యక్తి నిర్మాణమే లక్ష్యంగా పని చేస్తూ ఎంతో మంది యువకులను దేశ భక్తులుగా తయారు చేసిందన్నారు. 100 సంవత్సరాల ప్రయాణంలో ఆర్ఎస్ఎస్ ఎన్నో ఒడిదుడుకులు, నిషేధాలను ఎదుర్కొందన్నారు. దేశంలో ఎక్కడ ఏదైనా ప్రకృతి, విపత్తులు సంభవించినా ఆర్ఎస్ఎస్ నిస్వార్థంగా సేవలు అందిస్తుందని తెలిపారు.1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు. దేశాభివృద్ధి కోసం హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. సామాజిక సమరసత, కుటుంబ జీవన విలువలు, స్వఆధారిత జీవనం, పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రచారక్ చెదురు వెల్లి విష్ణుజీ,విభాగ్ కార్యవాహ గద్దెరమేష్ జీ, సంఘ కార్యకర్తలు రమేష్,మహేందర్ ,మహేష్ ప్రవీణ్ ,శ్రీనివాస్,సుధాకర్ ,రవి,కుమార్, ఓంకార,సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేట్ తొత్తులకు అవకాశం కల్పించొద్దు

## న్యూ డేమోక్రసి డిమాండ్

*గంగారం అక్టోబర్ 05 ప్రభాతవార్త.*

స్థానిక సంస్థల ఎన్నికల్లో న్యూ డెమోక్రసీ పార్టీని ఓడించడానికి తోడేళ్ల మందలు వస్తున్నాయి. అని ఇక్కడి ఆదివాసి ప్రజల జీవన విధానం తెలియని వాళ్ళు ఇక్కడికి వచ్చి ఆదివాసులపై ఏం సాధిస్తారని ఆదివారం ఎర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో న్యూడెమోక్రసీపార్టీ నాయకులు పుల్లన్న ధ్వజమెత్తారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇట్లాంటి దుష్టశక్తులకు దుర్మార్గులకు కార్పొరేట్ తొత్తులకు గంగారం మండలం ప్రజానికం ఎప్పుడు అవకాశం కల్పించకుండా ఉండాలని న్యూ డెమోక్రసీ. పార్టీ నిత్యం ప్రజల కోసం ప్రజా సమస్యల కోసం రక్తం ధారబోస్తున్న నక్సలైట్ పార్టీగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఈ ప్రాంతంలో కామ్రేడ్ ఎల్లన్న కామ్రేడ్ ఆదివాసి ముద్దుబిడ్డ కామ్రేడ్ గణేష్ కామ్రేడ్ మురళి బుర్కా పెద్ద వెంకట గొగ్గల లక్ష్మన్న. శేషయ్య పడిదల శ్రీను. మాదారపు సోమయ్య. ఈసం జనార్ధన్. అంజన్న. అలెం కాంతారావు జనగం నారాయణ. రాఘవయ్య తదితరులు ఎంతో మంది ఆదివాసి నాయకులుగా ఈ ప్రాంతంలో ప్రజలకు నాయకత్వం వహించి తన ప్రాణాలను తృణప్రాణంగా అర్పించిన చరిత్ర సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీకి ఉంది. గంగారం మండలంలో ప్రతి గ్రామానికి ఒక చరిత్ర ఉంది. ప్రతి గడపకు పోరాట స్ఫూర్తి ఉద్యమ చరిత్ర . పోరాటాల పురిటి గడ్డలో మరో చరిత్ర తిరిగి సృష్టించాలని ప్రజలకు ప్రజాస్వామ్య వాదులకు ఉద్యమాలను కోరుకునే విద్యార్థి యువకులకు మహిళా మణులను వచ్చే స్థానిక ఎన్నికల్లో కార్పొరేట్ తొత్తులకు బుద్ధిచెప్పాలని ఆయన పిలుపునిచ్చారు




# ఓట్ల కోసం ఇచ్చే హామీలను నమ్మి మోసపోవద్దు

*గూడూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త*

రానున్న ఎన్నికల్లో ఓట్ల కోసం ఇచ్చే హామీలను నమ్మి ప్రజలు మోసపోవద్దని, దోపిడి వర్గ, అవకాశవాద రాజకీయ పార్టీలను ఓడించి చిత్తశుద్ధితో ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ బలపరచిన అభ్యర్థులకే మద్దతు ఇవ్వాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య కోరారు. స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో




ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నో త్యాగాలు చేసి ఆదివాసీ ప్రజలకు లక్షలాది ఎకరాల భూములు సాధించి పెడితే ఆ భూములను గుంజుకొని వారికి బ్రతుకు లేకుండా చేసిన పార్టీ ఒకవైపు, ఆరు గ్యారంటీల అమలు పేరుతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేసిన పార్టీ మరోవైపు ఇప్పుడు మళ్లీ ఓట్ల కోసం వస్తున్నాయని, వారు చెప్పే మాటలు నమ్మి ప్రజలు మరోమారు మోసపో వద్దని అన్నారు. మోసంతో ఓట్లు దండుకొని పదవులు పొందడమే తప్ప ప్రజల కష్టాల గురించి పట్టించుకునే వారు లేరన్నారు. ప్రజల గొంతుగా నిలబడి ఉన్న న్యూడెమోక్రసీ అభ్యర్థులను ఈ ఎన్నికల్లో గెలిపించాలని , ఈ ప్రాంత సమస్యల పరిష్కారంలో ప్రజలందరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో ఎన్డీ నాయకులు గజ్జి లింగన్న, ఇడంపాక శ్రీశైలం, కొటెం అచ్చన్న, జోగ వీరస్వామి, ఒర్రె వెంకన్న, రజిత, కొటెం వజ్జయ్య, సమ్మయ్య, రామనాథం, నూకల ఐలయ్య పాల్గొన్నారు.

# బాకీ కార్డుల ఆవిష్కరణ

*గంగారం అక్టోబర్ 05 ప్రభాత వార్త*

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బాకీ కార్డ్ లను మండల అధ్యక్షుడు ఈర్ప సూరయ్య ఆధ్వర్యంలో భారాస నాయకులు ఆదివారం గంగారం లో ఆవిష్కరించి రాబోయే స్థానిక ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకు లకు భాకి కార్డ్ చూపించి నిలదీయాలని సూచించారు,ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,ఈసం సమ్మయ్య,సువర్ణపక జగ్గారావు,మండల నాయకులు,ఇస్లావత్ బాలకృష్ణ,గోగ్గెలా లక్ష్మి ్మయ్య,మాదరపు సతీష్, రవీందర్,అశోక్,రగుపతి,జెజ్జారి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు



# " నా(గా)డి తప్పుతున్న వైద్యం"

**- "పల్స్ చూసే వైద్యం నేడు పర్సుచూస్తున్న వైనం"**

**-గ్రామాల్లో ఆర్ఎంపీలకు ధీటుగా పట్టభద్ర ఆర్ఎంపీ(ఎంబీబీఎస్ఎండి)లు**

**- పెద్దల్లోనే కాదు.. చిన్నారుల్లో కూడా సూదిమందు తప్పనివైనం..!**

**జనగామ కల్చరల్, అక్టోబరు 5 ప్రభాతవార్త :**

ఒకవైపు జలుబు దగ్గులకు, ఇతర వైరల్ ఇన్ఫెక్షన్‌లకు సాధారణ లక్షణాలైన జ్వరానికి ప్రత్యేకంగా ఎలాంటి మందులు లేవని, సాధారణ మెడికల్ మేనేజ్మెంట్ ద్వారా తగ్గుతాయాని, కొన్ని ప్రత్యేక అత్యవసర సందర్భాల్లో తప్ప ఇంజక్షన్‌లు, మందులు అవసరం ఉంటుందని నిపుణులు చెప్తున్నప్పటికి.. పట్టణాల్లో ఉన్న పట్టభద్ర ఆర్ఎంపీలు ఇలాంటి పరిస్థితులను సొమ్ము చేసుకోవడానికి అనవసర భయాలను సృష్టిస్తూ ప్రతీఒక్కరికి ఇంజెక్షన్లు తప్పని సరి చేస్తున్న వైనం. సూదిమందు లేనిదే చిన్నారుల్లో జలుబు, దగ్గు, జ్వరం తగ్గని వైనం. ఖరీదయినా ఆంటిబయోక్స్, రక్తపరీక్షలతో అటురోగుల శరీరము, ఇటు తల్లితండ్రుల జేబులు గుల్ల అవుతన్నాయని బాధితులు వాపోతున్నారు. బహిరంగ మార్కెట్‌లో ఏతికల్/బ్రాండెడ్ కంపెనీల మందులు ఇంజక్షన్‌లు నామ మాత్రపు ధరలకు లభిస్తున్న ఇంజక్షన్‌లు, ఇతర ఖరీదైనా మందులు వారి ఫార్మసిల్లో 100శాతం అధిక ధర ఎమ్మార్పిలతో కంపెనీల పేరు మార్పుతో వేలరూపాయల దోపిడీ జరుగుతున్న పరిస్థితి. 5నుండి 10రూపాయలతో తగ్గే జలుబు జ్వరాలు పట్టభద్ర ఆర్ఎంపీల పుణ్యమా అని 5వేల నుంచి 10వేల ఖర్చుతో కూడా నయం కానీ పరిస్థితులు ఉన్నాయనే ఆరోపణలు ఉన్నాయి.

**– ప్రమాణాలతో లేని ల్యాబ్‌లు.. నాణ్యత లేని మందులు...: " అంతావైద్యనారాయణుడు చలువ "**



తాము రాసిన రక్తపరీక్షలు, స్కానింగ్‌లు, మందులు తమ మందులు షాపులు, స్కానింగ్ సెంటర్‌లు ల్యాబ్‌లలోనే తీస్కోవాలనే యాజమాన్యం / వైద్యుడి ఆదేశాలు ఉండడంతో దోపిడీకి గురి కావడం రోగుల వంతు అవుతుందనే ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుత కాలంలో లేక లేక కలిగిన సంతానం కోసం ఉన్న పుస్తే, మట్టెలు తాకట్టు పెడితేనే వైద్యం చేసుకోవాల్సిన పరిస్థితులు తప్పడం లేని పరిస్థితులు నెలకొన్నాయి. టైఫాయిడ్, డెంగ్యూ ఇతర వైరల్ ఇన్ఫెక్షన్లపై అవగాహనా కల్పించి, కొన్ని ప్రత్యేక సందర్భాల్లో తప్ప సాధారణ మెడికల్ మానేజ్మెంట్ ప్రాథమికస్థాయి మందులతో వైద్యం చేయాల్సిన వైద్య నారాయణులు అందిన కాడికి దోచుకొని తప్పని పరిస్థితుల్లో ప్రభుత్వ/ ప్రైవేట్ ఆసుపత్రికి రిఫరల్ చేస్తుండడం గమనార్హం. ఇలాంటి విధానాలని కొంతమంది స్థానిక వైద్యులు వ్యతిరేకిస్తున్నప్పటికి అందుకు తగ్గ ఫలితం మాత్రం దక్కడం లేదు. వైద్యుడు ప్రాథమికంగా మానవతా దృష్టితో చిన్నారుల/రోగులు సీజనల్ ఇతర దీర్ఘాకాలిక వ్యాధుల బారినపడకుండా తీస్కోవాల్సిన నివారణ చర్యలు, వ్యాధి సంక్రమణ, ఆరోగ్యాపరిరక్షణ లాంటి విషయాలు మరిచి కేవలం డబ్బు వ్యామోహంతో వైద్యం చేస్తున్న డాక్టర్లు తయారుకావడం సమాజానికి ప్రమాదకరమని నిపుణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరొక కోణంలో ప్రజలు, తల్లిదండ్రులు కుటుంబ వ్యక్తిగత ఆరోగ్యం సంరక్షణ, అనవసర మందులవినియోగంపై జాగ్రత్త వహించడం మంచిదని, ప్రజలు కూడా తగినవైద్యుల సలహా తీస్కోకుండా ప్రజా వైద్య విధానాలను ఉపయోగించుకుంటూ, సొంత నిర్ణయాలతో అనవసర ఆంటిబయోటిక్స్, స్టెరోయిడ్స్ పట్ల జాగ్రత్త వహించాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రతీ చిన్న ఆరోగ్య సమస్యకు పరిష్కారం రసాయనిక మందులే అనే భ్రమ నుండి బయటికి వచ్చి మనపెద్దలు, నిపుణులు సలహాలతో ఇంటిలోనే తగు జాగ్రత్తలతో ఆరోగ్య సంరక్షణ చర్యలు తీసుకుంటే భవిష్యత్ భారతాన్ని ఆరోగ్యాంగా పెంచవచ్చునని నిపుణులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా తల్లితండ్రులు వారి పిల్లల ఆహార అలావాట్ల పట్ల శ్రద్ధ వహిస్తూ వారి వారి సంప్రదాయా ఆహారపు అలవాట్లు, గృహ సంబంధం నివారణ చర్యలు తీస్కుంటూ, పరిశుభ్రత, మంచి, తాజా ఆహారం, కూరగాయలు, పండ్లు, వంటి ఆహారాలతో రోగనిరోధక శక్తి పుంజుకునే విధంగా శారీరకశ్రమ, వ్యాయామం, ఆటలు, కుటుంబ, సామజిక సంబంధాలు మెరుగుపరుస్తూ శారీరక, మానసిక, సామజిక ఆరోగ్యం పెంపొందేవిధంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతేనా ఉందన్నారు.

**– చికిత్సకంటే నివారణే మేలు..:**

చికిత్సకంటే నివారణే మేలు అనే భావన పెంపొందించుకున్నట్లయితే ఆర్థిక భారం తగ్గించుకుంటూ కుటుంబ ఆరోగ్యాన్ని, సమాజ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చునని వారు సూచిస్తున్నారు. ముఖ్యంగా పిల్లలు తరచు జ్వరం, జలుబు, దగ్గులాంటి అనారోగ్య లక్షణాలకు తరుచు గురవుతుంటే అందుకు గాల కారణాలను స్వీయా పరీక్ష చేసుకుంటూ అందుకు గల కారకాలను క్రమంగా దూరం ఉంచినట్టయితే ఇన్ఫెక్షన్‌ల బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చునని సూచించారు. పిల్లల్లో మానసిక ఆందోళనలకు మనం వాడే అనవసరం మందులు కూడా కారణం అవుతున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చివరగా పిల్లలలో వ్యాయామం, యోగ, సంప్రదాయ అలవాట్లు, సెల్ఫ్ డెఫడెన్స్, ఆహార పరిజ్ఞానం, మంచి సామజిక సంబంధాలు ఉన్నా వారిలో అనారోగ్య సమస్యల ప్రభావం తక్కువగా ఉంటుందని గ్రహించాలని నిపుణులు సూచిస్తున్నారు.

# అందరం కలిసి పార్టీని గెలుపించుకుందాం

**- నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యం**

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కావ్య**

**రఘునాథపల్లి, అక్టోబరు 5 ప్రభాతవార్త :**

నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీని మనందరం కలిసి గెలిపించుకుందామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య పిలుపునిచ్చారు. రఘునాథపల్లి మండలం నిడిగొండలో నిర్వహించిన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో ఎంపీ కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కాంగ్రెస్‌పార్టీలో స్వేచ్ఛాయుత వాతావరణం ఎక్కువగా ఉంటుందని, అందుకే కాంగ్రెస్‌పార్టీ ఇప్పటికి బలంగా ఉందన్నారు. నియోజకవర్గంలో దాదాపు 250మంది ప్రజాప్రతినిధులుగా ఎన్నిక కాబోతున్నారని



మనందరం కలిసి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. అభ్యర్థులను ఎంపిక చేసేది మీరే గెలిపించేది కూడా మీరేనని వెల్లడించారు. 100శాతం ఎంపిటిసి, జడ్పిటిసి స్థానాలు గెలుస్తామని, 95శాతం సర్పంచ్ స్థానాలను మనమే గెలుస్తామని ధీమావ్యక్తం చేశారు. మనందరి ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి, ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడమేనని స్పష్టం చేశారు. అనంతరం ఎంపీ కడియం కావ్యమాట్లాడుతూ నియోజకవర్గంలో మనందరి లక్ష్యం కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఒక్కటేనని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తలు గత 10ఏళ్లుగా కడుపు కట్టుకొని పని చేశారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో మిమ్ములను గెలిపించే బాధ్యత మాదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఉపాధ్యక్షులు మాసంపల్లి లింగాజీ, మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, గుడి వంశీధర్, బొల్లం అజయ్‌రెడ్డి, కట్ట మనోజ్‌రెడ్డి, బోనాసి క్రాంతికుమార్, కావటి భాస్కర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండలపార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పిటిసిలు, ఇతర ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎన్నికల దృష్ట్యా ప్రజాదివాస్ కార్యక్రమం రద్దు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో దృష్ట్యా నేడు నిర్వహించాల్సిన ప్రజా దివాస్ కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదివారం తెలిపారు. జిల్లాలో జడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామపంచాయతీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో, ప్రతి సోమవారం నిర్వహించబడే ప్రజాదివాస్ కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేయబడిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసిన అనంతరం, ఈ కార్యక్రమాన్ని యథావిధిగా తిరిగి ప్రారంభిస్తామని ఎస్పీ పేర్కొన్నారు. అందువల్ల జిల్లాలోని ప్రజలు ప్రస్తుతం ప్రతి సోమవారం ఫిర్యాదుల నిమిత్తం జిల్లా పోలీస్ కార్యాలయానికి రావద్దని, ప్రవర్తనా నియమావళి ముగిసిన తర్వాత మాత్రమే రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## వాహనాల స్పీడుకు అడ్డుకట్ట వేయరూ !

**పట్టణంలోకి యథేచ్ఛగా రాకపోకలు**

**రోడ్లపై నిలిచిపోతున్న ట్రాఫిక్**

**చోద్యం చూస్తున్న పోలీసులు**



**( పరకాల ప్రభాత వార్త )**

రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు ఎక్కువవుతుండడం పట్ల ప్రయాణికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. అయితే సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడంతో భారీ వాహనాలు వేగంగా ప్రయాణిస్తూ ప్రమాదాలు జరగడానికి కారణమన్న వాదనలు వినిపిస్తున్నాయి. పరకాల పట్టణంలోని బస్టాండ్ చౌరస్తా, జయా థియేటర్ రోడ్డు, పాత ఏటీఎం సెంటర్ తదితర కూడళ్లలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాల్సిన పోలీసులు మచ్చుకైనా కానరాకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల కాలంలో చోటు చేసుకుంటున్న రహదారి ప్రమాదాల్లో ఆటోలు, భారీ వాహనాల వలన చోటుచేసు కుంటున్నవేనని పలువురు పేర్కొంటున్నారు. డ్రైవింగ్‌లో అనుభవం లేక పోవడం, మద్యం సేవించడం, సెల్‌ఫోన్‌లో మాట్లాడడం, మితిమీరిన వేగం, పరమితికి మించి ప్రయాణికులతో వాహనాలను నడపడం తదితర కారణాల వలన ప్రమాదాలు చోటుచేసుకుని పలువురి ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కాలం చెల్లిన వాహనాలను నడపడం కూడా ప్రమాదాలు జరగడానికి కారణమేనని పేర్కొంటున్నారు. వీటితో పాటు ఈ ప్రాంతంలో గల వివిధ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు కాలం చెల్లిన వాహనాలను వినియోగిస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు. వాహనాల స్పీడుకు, కాలం చెల్లిన వాహనాలకు అడ్డుకట్టవేయడంలో ఆర్‌టిఏ అధికారులు విఫలమవుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అలాగే కనీస వయసు, డ్రైవింగ్‌లో అనుభవం, లైసెన్స్ లేకుండా వాహనాలను నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవలసి వుందని అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు

## దొంతికి మాతృవియోగం

**అక్టోబర్ 5, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి అయిన దొంతి కాంతమ్మ శనివారం అనారోగ్యంతో హనుమకొండలో మరణించారు. హన్మకొండలోని మాధవ రెడ్డి స్వగృహంలో భౌతిక కాయాన్ని అభిమానుల సందర్శనార్థం ఉంచారు. విషయం తెలుసు కున్న పలువురు రాజకీయ నేతలు, మంత్రులు, ప్రజా ప్రతి నిధులు మాధవరెడ్డి ఇంటికి చేరుకొని కాంతమ్మ భౌతికయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విషయం తెలుసుకున్న మంత్రి సీతక్క, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, ఎంపీ కడియం కావ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె. నాగరాజు, మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి , మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ మంత్రి బసవరాజు సారయ్య, కుడా చైర్మన్ రామ్ రెడ్డి, మాజీ ఎంపీపీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు లతో పాటు అనేకమంది ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.